జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 16 సంచిక 46 విశాఖపట్నం | ఆదివారం 08 అక్టోబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00






# అసమానతలు లేని అభివృద్ధి కావాలి

### రాష్ట్రంలో యథేచ్ఛగా ఆస్తుల లూటీ, నిధుల దోపిడీ: బి.వి.రాఘవులు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధి-ప్రత్యామ్నాయ విధానాలు సెమినార్ ప్రారంభం

అమరావతి బ్యూరో : పేదలకు న్యాయం జరగాలంటే అసమానతలు లేని అభివృద్ధి కావాలని, రాష్ట్రంలో కొద్దికాలంగా పాలన పేరుతో ఆస్తుల లూటీ, నిధుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని, ప్రజాశ్రేయస్సు, సమాజాభివృద్ధి అనేది కనిపించడం లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి, ప్రత్యామ్నాయ విధానాలు అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని ఎంబివికెలో రెండు రోజులపాటు జరుగుతున్న సెమినార్‌ను శనివారం రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నయా ఉదారవాద విధానాల అమలు వేగమవుతున్న కొద్దీ పాలనలో ప్రజల సంక్షేమం బాగోగులు అనే విషయాలు పక్కకు పోతున్నాయని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు చేసిందేమీ లేదని అన్నారు. గతంలో చంద్రబాబు గానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గానీ ప్రజలకు ఎంతో చేశామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే సంక్షేమం జాడ కనిపించడం లేదని విమర్శించారు. అనేక నినాదాలు, పిలుపులు, పథకాలు ఎన్ని ఇచ్చినా ఫలాలు పేదలకు చేరడం లేదని పేర్కొన్నారు. జీఎస్‌డిపి పెరిగిందని చెబుతున్న లెక్కలేవీ రాష్ట్ర నికర అభివృద్ధికి తోడ్పడటం లేదని, లెక్కలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో జిఎస్‌డిపి 9.3 శాతం ఉందని చెప్పినా, ప్రస్తుతం 7.3 శాతం ఉందని చెప్పినా అవన్నీ ఒకటీరెండు రంగాలకే పరిమితం అయ్యాయని అన్నారు. అప్పట్లో చేపల ఎగుమతి, ప్రస్తుతం ఇసుక, మైనింగు రూపంలో అభివృద్ధి ఉందని అన్నారు. అభివృద్ధిలో కీలకమైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో మెరుగుదల లేదని తెలిపారు. పక్క రాష్ట్రాలకు ప్రత్యక్ష విదేశీ నిల్వలు బిలియన్లలో వస్తుంటే రాష్ట్రానికి మిలియన్లలో మాత్రమే వస్తున్నాయన్నారు. 2021లో దేశంలోకి 7,400 కోట్ల డాలర్లు పెట్టుబడులు వస్తే మన రాష్ట్రానికి అందులో 8.5 కోట్ల డాలర్లు మాత్రమే వచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చని అన్నారు. (మిగతా 5లో..)

# విశాఖ వందనం..

## సీఎంకు స్వాగతం పలకడానికి జేఏసీ చేస్తున్న కార్యక్రమం



విశాఖపట్నం, అక్టోబర్ 7: ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయాన్ని విశాఖకి మారుస్తున్న నేపథ్యంలో వికేంద్రీకరణ జేఏసీ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఘనంగా స్వాగతం పలకడానికి కార్యక్రమాలను రూపొందించింది. ఈ నెల 15వ తేదీన విశాఖ వందనం పేరుతో నగరంలోని ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున బీచ్ రోడ్ లో పండుగ లాంటి వాతావరణాన్ని సృష్టించాలని, కార్నివాల్, ర్యాలీలతో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలకాలని నిర్ణయించింది. ఈ మేరకు 15వ తేదీ కార్యక్రమాల కోసం నేటి నుంచి ప్రచార కార్యక్రమాన్ని, అందుకోసం ఏకంగా ఒక ప్రచార రథాన్ని ప్రారంభించింది జే ఏ సీ. అందులో భాగంగా ఈరోజు దేవాలయాల దర్శనాల పేరుతో నగరంలోని సంపత్ వినాయక దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిపాలన రాజధానిగా విశాఖ వర్ధిల్లాలని ప్రార్థన చేశారు. అక్కడ నుంచి జేఏసీ ఆధ్వర్యంలో పలువురు కనకమహాలక్ష్మి అమ్మవారి టెంపుల్ కి వెళ్లి అక్కడ కూడా ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి వరుసగా ముఖ్యమంత్రి వచ్చేవరకు నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని జేఏసీ నిర్ణయించింది. అందులో మొదటిది అక్టోబర్ 15న బీచ్ రోడ్ లో కార్నివాల్, ర్యాలీలతో పాటు బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయబోతుంది జేఏసీ. అనంతరం ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే ప్రయత్నం చేస్తామని జేఏసీ నేతలు చెబుతున్నారు. కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు రాజధాని వస్తే కలిగే ప్రయోజనాలు వివరించడంతో పాటు చదువుకున్న వెంటనే ఉపాధి లభించేందుకు రాజధాని ఒక వేదిక కాగలదన్న భావాన్ని నింపే ప్రయత్నం చేస్తామని జేఏసీ నేతలు చెప్తున్నారు. మరొకవైపు ఒక్క విద్యాసంస్థ లే కాకుండా రైతు బజార్లు, మార్నింగ్ వాకింగ్ ట్రాక్‌లకు వెళ్ళడం, జన సమూహాలు ఉన్నచోటకు వెళ్లి అందరిలో అవగాహన కల్పించి అందర్నీ భాగస్వామ్యం చేస్తామని జెఎసి చెప్తుంది.

**జేఏసీ అధ్వర్యంలోనే కార్యక్రమాలు ఎందుకు?**

ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ షిఫ్ట్ కి సంబంధించి ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో స్వయంగా ముఖ్యమంత్రి నే ప్రస్తావించిన తర్వాత ఆ నిర్ణయాన్ని ఘనంగా స్వాగతిస్తూ భారీ కార్యక్రమాన్ని చేపట్టాలని జేఏసీ మళ్లీ తెరపైకి వచ్చింది. అంతకుముందు సరిగ్గా ఏడాది కిందట అమరావతి రైతులు అమరావతి టు అరసవెల్లి పాదయాత్ర కొనసాగిస్తున్న సమయంలో గత నవంబర్లో జేఏసీ ఏర్పాటు అయింది. విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేసింది.

# ఐపీసీని వేరే చట్టాలతో భర్తీ చేయాల్సిందే

### ఏ చట్టానికైనా కాలపరిమితి 50 ఏళ్లే..!




డెహ్రాడూన్: ఐపీసీ, సీఆర్‌పీసీ , ఎవిడెన్స్ చట్టాలను వేరే కొత్త చట్టాలతో మార్పు చేయాల్సిన అవసరాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు. నేరాల స్థాయిలో మార్పుల దృష్ట్యా ఏ చట్టానికైనా 50 ఏళ్ల తర్వాత గడువు తీరిపోతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనే పద్ధతులు కూడా మారాల్సి ఉంటుందని చెప్పారు. శనివారంనాడిక్కడ జరిగిన 49వ ఆల్ ఇండియా పోలీస్ సైన్స్ కాంగ్రెస్‌లో అమిత్‌షా మాట్లాడుతూ, 1860 నుంచి ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లో ఎలాంటి మార్పులు జరగలేదన్నారు. ఐపీసీకి బదులుగా భారతీయ న్యాయ సంహిత, సీఆర్‌పీఎఫ్ స్థానే భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఎవిడెన్స్ యాక్ట్‌ను భారతీయ సాక్షగా మార్చే విషయం పార్లమెంటరీ ప్యానల్ పరిశీలనలో ఉందని అమిత్‌షా చెప్పారు. పార్లమెంటులో ఆమోదం పొందగానే మూడు పాత కోడ్?ల స్థానే కొత్త కోడ్ తీసుకువస్తామని అన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి, ఎలాంటి జాప్యం జరక్కుండా చూడడానికి ఈ చట్టాలు ఉపకరిస్తాయని చెప్పారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ సైన్స్ ప్రధానంగా 5జి యుగంలో పోలిసింగ్, నార్కోటిక్స్, సోషల్ మీడియా సవాళ్లు, కమ్యూనిటీ పోలిసింగ్, అంతర్గత భద్రత, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ మధ్య సమన్వయం వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత, శాంతి భద్రతలు, సరిహద్దు భద్రత వంటివి కూడా ప్రధాన చర్చనీయాంశాలని చెప్పారు.

## డియర్ ఆల్,

**నేడు (08/10/2023) సాయంత్రం 6.00 గంటలకు చైర్మన్ డా.కె.శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ గారు స్నేహ ఆఫీస్ వైజాగ్ లో జరిగే సమావేశానికి వస్తున్నారని తెలియజేస్తున్నాము.**

వై.రాముడు,
స్నేహ గ్రూప్,
హైదరాబాద్
91 91 6072 253 7



**కొత్త లోగోతో**

**ఎయిరిండియా విమానాలు..**

ముంబయి : ఎయిరిండియాను కొనుగోలు చేసినప్పటి నుంచి టాటా గ్రూపు ఆ సంస్థలో వరుస మార్పులను చేపడుతోంది. ఇటీవల సంస్థ లోగో, విమానాల రూపులో మార్పులు చేయగా.. తాజాగా కొత్త లోగోతో విమానాలను విడుదల చేసింది. వీటిని శనివారం సోషల్ మీడియా వేదికల్లో పంచుకుంది. ఫ్రాన్స్‌లోని టౌలోస్ వర్క్‌షాప్‌లో కొత్త లోగో, డిజైన్‌తో కొత్తగా డిజైన్ చేసిన ఎ350 విమానం చిత్రాలను విడుదల చేసింది. త్వరలోనే ఈ విమానాన్ని భారత్‌కు తీసుకు రానున్నట్లు పేర్కొంది. 2023 డిసెంబరు నుంచి కొత్త లోగోతో కొన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని... 2025 నాటికి ఎయిరిండియాలోని అన్ని విమానాలను కొత్త లోగోలోకి మార్చనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

# 'సుప్రీం'ను ఆశ్రయిస్తాం

### కృష్ణా జలాపై కేంద్ర నిర్ణయం రాష్ట్రానికి నష్టం
### జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు




అమరావతి : 'కృష్ణానదీ జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పున: పంపణీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రానికి నష్టం చేస్తుంది. దీనిపై త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం' అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. జలవనరులశాఖ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలకు సంబంధించి కొత్తగా విధివిధానాలను రూపొందించడానికి ఒప్పుకోమని చెప్పారు. 'ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ లోని సెక్షన్ 89లో ఇప్పటికే విధివిధానాలను నిర్వచించారు. కొత్తగా ఇవ్వడానికి వీల్లేదు. ఇది చట్ట విరుద్ధం. దీన్ని అంగీకరించలేం' అని అన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ హోంమంత్రి అమిత్‌షాను కలిసి వినతపత్రం స్వయంగా ఇచ్చారనిప్రధానమంత్రి మోడీకి లేఖ రాశారని తెలిపారు. అయినా గెజిట్ విడుదల కావడంతో న్యాయం కోసం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పి) దాఖలు చేస్తామని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయం తమను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఎపికి రావాల్సిన ప్రతి నీటిబొట్టునూ తీసుకుంటామని వివరించారు. నూతన నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న వాటిని నీటి లభ్యత తగ్గుతుందన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతాంగానికి నీళ్లు ఒదించే విషయంలో రాజీపడబోమని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణానదీ జలాలపై వివాదాలు సుదీర్ఘకాలంగా సాగుతున్నాయని తెలిపారు. 1976లో బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారమే రాష్ట్రాల నీటి వినియోగం జరుగుతోందని పేర్కొన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన 811 టిఎంసిల్లో ఎపికి 512, తెలంగాణకు 299 టిఎంసిలు కేటాయించారని పేర్కొన్నారు. (మిగతా 5లో..)



# కృష్ణా జలాలపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తాం

## రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు



ప్రజాపాలన, అమరావతి ప్రతినిది : బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ను పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం, జల్ శక్తి తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన అవార్డు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం జరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కొత్త విధివిధానాలు ఇసస్తా గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో ఈ విషయంపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి న్యాయపోరాటం చేస్తామని మంత్రి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ విషయంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కొత్తగా విధి విధానాలు రూపొందించడానికి తాము ఒప్పుకోమని మంత్రి అన్నారు. ఇప్పటికే బచావత్ ట్రిబ్యూనల్ అనుసరించి నీటి పంపకాల నిర్ణయాలు ప్రామాణికంగా జరుగుతున్నాయని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ కొత్తగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కు విధి విధానాలు అప్పగించడమేంటని మంత్రి ప్రశ్నించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ పొడిగించడం ఏపీకి ఆమోద యోగ్యం కాదన్నారు. ఇది ముమ్మాటికి అన్యాయమని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్రం నిర్ణయాన్ని తప్పుబడుతున్నామన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ 2010లో తుది నివేదిక ఇచ్చిందని మంత్రి గుర్తుచేశారు. అయితే ఏపీకి నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టులో వేసిన ఎస్ఎల్ పీ పై స్టే విధించడం జరిగిందన్నారు. ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ కు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ లో సెక్షన్ 89లో నిర్ధేశించారని, మళ్లీ కొత్తగా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇవ్వడానికి వీల్లేదన్నారు. ఇది చట్టవిరుద్ధమన్నారు. రాష్ట్రంలో అన్నదాతలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు కాపాడటమే తమకు ముఖ్యమన్నారు. నీటి వాటాల విషయంలో రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగే అవకాశమున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టామని చెప్పారు. రైతాంగానికి నీళ్లు అందించే విషయంలో రాజీపడబోమన్నారు. న్యాయపోరాటంలో తాము గెలుస్తామన్నారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యూనల్ –2కు మరిన్ని విధి విధానాల జారీకి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఈ నేపథ్యంలో కృష్ణా జలాలపై ఉన్న అడ్డంకులను తొలగించాల్సిందిగా ఇప్పటికే కేంద్రాన్ని కోరామని మంత్రి వెల్లడించారు. జలాల విషయంలో తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఏపీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, వాస్తవాలను పరిగణలోకి తీసుకొని, న్యాయపరమైన చిక్కులను పరిశీలించాల్సిందిగా కేంద్రాన్ని కోరామన్నారు. కృష్ణా జలాల పునఃపంపిణీని ఆపేయాలని ప్రధానమంత్రికి, కేంద్ర హోంమంత్రికి గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లేఖలు కూడా రాశారని మంత్రి తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు వేసిన ఎస్ఎల్ పీలు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాలపై వివాదాలు సుదీర్ఘ కాలంగా జరుగుతున్నాయని మంత్రి అంబటి రాంబాబు వివరించారు. 1976లో బచావత్ ట్రిబ్యూనల్ ఇచ్చిన అవార్డు ప్రకారమే రాష్ట్రాలు నీటిని వినియోగం చేస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన 811 టీఎంసీలలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని తెలిపారు. నీటి వాటాల విషయంలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఏపీ జలవనరుల శాఖ, ఇరు రాష్ట్రాల సీఎస్ ల మధ్య అంగీకార ఒప్పందం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్రానికి ఇచ్చిన ప్రతీ నీటి బొట్టును రక్షించుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అన్యాయంగా తీసుకెళ్తామంటే ఒక్క నీటిబొట్టును కూడా వదులుకోమని తేల్చిచెప్పారు. ఏపీ, తెలంగాణలకు న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాలు తప్పక రావాల్సిందేనన్నారు. రాష్ట్రానికి నష్టం జరిగే విధానాన్ని తాము ఒప్పుకోమన్నారు. అపెక్స్ కౌన్సిల్ లో సైతం రాష్ట్రం తరపున అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు. చట్ట వ్యతిరేక అంశాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర అంశాలపై చర్చించడానికే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లు మంత్రి మీడియాకు స్పష్టం చేశారు. కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల నుంచి ఏపీకి 45 టీఎంసీలు తాగునీటి కోసం కేటాయించడానికి ఇటీవలే కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఈఎన్ సీ నారాయణరెడ్డి, రిటైర్డ్ ఈఎన్ సీ వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ పేర్కొన్నారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది బీపీ,షుగర్,ఈసీజి వంటి పలు ఆరోగ్య పరీక్షా విభాగాలు ఏర్పాటు చేశారు.నాయకులు సైతం బీపీ,కంటి తదితర పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్రెడ్డి ప్రజల కోసం ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ ప్రారంభిస్తే సీఎం జగన్మోహన్రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల కోసం ఫ్యామిలీ డాక్టర్స్,విలేజ్ క్లినిక్స్,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు.గ్రామ ప్రజలు తమకు వైద్య సేవలు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిన్నారావు,ఈవోపీ ఆర్డీ సూర్యనారాయణ,ఎంఇఓ2 వరలక్ష్మి, వైసీపీ నాయకులు బొడ్డు కృష్ణ ,రామిశెట్టి రమణ,గుల్లంపూడి గంగాధర్,నీరుకొండ అర్జునరావు,దాసరి రమేష్,అడపా దుర్గా ఈశ్వరరావు,తోట గంగాధర్, భీశెట్టి స్వామి,బుద్ద గణేష్, వార్డు మెంబర్లు,పి హెచ్ సి,104,సచివాలయం సిబ్బంది,ఆశా వర్కర్లు,ఏ ఎన్ ఎమ్ లు,అంగన్ వాడీ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నేతలు ఏం చేస్తున్నట్లు...?



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి.: ప్రభుత్వం నుంచి జనం పెద్దగా ఏమీ కోరుకోరు. తమకు సరైన మౌలిక సదుపాయాలు, విద్యా, వైద్య సౌకర్యాలను కోరుకుంటారు. ఎన్నికలప్పుడు ఓట్లు వేయించుకునే నేతలు ఆ తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తారులి... ప్రస్తుతం అదే పరిస్థితి కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామం గ్రామపంచాయతీ పరిధిలోని పదవ వార్డులో డ్రైనేజీ సమస్య అనేది పెద్ద సమస్యగా కనిపిస్తుంది. గత 20 సంవత్సరములుగా ఇదే పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ లేకపోవడంతో మురిగినీరు మొత్తం సీసీ రోడ్లపైకి వచ్చి ఉండిపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మురుగునీరు రోడ్లపైకి వచ్చి నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. 10వ వార్డులోని డ్రైనేజీ సమస్య తాత్కాలికంగా పరిష్కరించడం కాదని శాశ్వత పరిష్కారం చూపాలని జెడ్ రాగంపేట పదవ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## అచ్యుతపురంలో వైసీపీ నుండి టిడిపిలోకి 50 మంది చేరిక



గోకవరం అక్టోబర్ 7 ప్రజాపాలన: గోకవరం మండలం అచ్యుతపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. దీసాల శ్రీనివాస్, జాజుల రామన్న, కొత్తపల్లి నరసింహారావు, జక్కంపూడి మునీశ్వరరావు, కాసాము వీరబ్బాయి, కొత్తపల్లి రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశులు, కాజులురి వెంకన్న, అరుగుల పాప, దువ్వాని చిన్న ముసలమ్మ ముద్దా ధనలక్ష్మి, కర్రీ సోసమ్మ తదితరులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఈ ప్రభుత్వం ఓర్వలేక తప్పుడు కేసులు పెట్టి అక్రమా అరెస్టులు చేస్తుందని దీనిని వ్యతిరేకిస్తూ సొంత పార్టీ వారే రాజీనామాలు చేస్తున్నారంటే ఆ కేసులు ఎంత అక్రమమైనవో అర్థమవుతుందని ఈరోజు అచ్యుతాపురం గ్రామం నుండి 50 మంది చంద్రబాబు మద్దతు తెలియజేస్తూ టిడిపిలో చేరడం చాలా శుభపరిణామం అని వీరందరి మద్దతుతో చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలోనే బయటకు వస్తారని ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు గోకవరం మండలం టిడిపి నాయకులు అచ్యుతాపురం గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిపై విచారణ చేపట్టిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్

### విచారణకు హాజరై ఆధారాలు సమర్పించిన ఎస్.ఎఫ్.ఐ నాయకులు:



కడప ప్రజాపాలన ప్రతినిధి :జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి గారి అవినీతి ఆరోపణలపై ఎస్.ఎఫ్.ఐ చేసిన పిర్యాదుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని విచారణ అధికారిగా నియమించగా ఈరోజు ఎస్.ఎఫ్.ఐ నాయకులను విచారణకు హాజరు కావాలని ఇచ్చిన నోటీసు మేరకు కలెక్టరేట్ లోని డి.అర్.డి.ఏ కార్యాలయంలో విచారణకు హాజరై 23 అరోపణలకు సంబంధించిన ఆధారాలను వారు విచారణ అధికారి గారికి సమర్పించారు. ఈసందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గండి సునీల్ కుమార్, సగిలి రాజేంద్ర ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ... కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవ రెడ్డి గారు జిల్లాకు వచ్చినప్పటినుండి అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ అనేక అక్రమాలకు పాల్పడ్డట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ అధికారికి 23 ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సమర్పించామని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలలకు సంభందించి పిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. భీరం శ్రీధర్ రెడ్డి స్కూల్ లో విద్యార్థి అనుమానాస్పద మృతి విషయంలో డిఈఓ గారు డబ్బులు అడిగారని డబ్బు ఇవ్వని కారణంగానే తమ పాఠశాల గుర్తింపు రద్దు చేస్తున్నట్లు డిఈఓ గారు ఆదేశాలు జారీ చేశారని ఆ పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి గారు చేసిన ఆరోపణలపై ఇప్పటికీ ఎందుకు విచారించి చర్యలు తీసుకోలేదో చెప్పాలని వారు తెలిపారు. నాడు నేడు పనుల్లో జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని వాటిపై విచారించి చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని వారు తెలిపారు . ఉపాధ్యాయులను అసభ్య పదజాలంతో దూషిస్తూ మానసికంగా వేధిస్తున్నారని వారు తెలిపారు. తను చెప్పినట్లు చేయలేదని కడప నగరంలోని చంద్ర మౌళి స్కూల్ యాజమాన్యాన్ని వేదిస్తున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ డిఈఓ కార్యాలయం వద్ద ఆందోళన కూడా చేపట్టారని వారు తెలిపారు. ఉపాధ్యాయ బదిలీల లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ఉపాధ్యాయ సంఘాలు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను వారు విచారణ అధికారికి సమర్పించారు. డిఈఓ కార్యాలయంలో తనకు అనుకూలమైన వారిని పెట్టుకొని వారితో పైరవీలు నడుపుతున్నట్లు అనేక ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. వీటన్నింటిపై లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## లెజెండ్ నైపుణ్యం కలిగిన భాగస్వాములను సత్కరించిన డ్యూరోప్లై




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : : భారతదేశ ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీ సంస్థ, ప్రముఖ సంస్థలలో ఒకటైన డ్యూరోప్లై ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన 'డ్యూరో లెజెండ్' కార్యక్రమంలో దక్షిణ భారతదేశానికి చెందిన నైపుణ్యం కలిగిన భాగస్వాములను సత్కరించింది. డ్యూరోప్లైకి చెందిన ఈ లెజెండ్ స్కిల్ పార్టనర్‌లలో చాలా మంది తరతరాలుగా కంపెనీతో ఉన్నారు. ప్లైవుడ్, బ్లాక్‌బోర్డ్‌లు, డోర్‌ల ప్రీమియం శ్రేణికి డ్యూరోప్లై ఎంతో మన్నన పొందింది. ఇది ఇప్పటికే ఉత్తర భారతదేశంలో ప్రముఖ సంస్థగా ఉంది. దక్షిణ, తూర్పు, పశ్చిమ భారతదేశంలో కంపెనీ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన్నిక, నాణ్యతకు సంబంధించి డ్యూరోప్లై ఎంతో ఖ్యాతిని సంపాదించింది. వాటిని వివేకం గల వినియోగదారులకు ప్రాధాన్య ఎంపికగా చేసిందని డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా పేర్కొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద 28వ రోజు రిలే నిరాహార దీక్షలో నిరసన తెలిపిన మేదర సంఘం నాయకులు



చంద్రగిరి, అక్టోబర్ 07 (ప్రజాపాలన న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద మేదర సంఘం నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఈ రిలే నిరాహార దీక్షలో చంద్రగిరి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూ రాజరాజేశ్వరి పేట వంతెనపై విద్యుత్ వెలుగులు

### బటన్ నొక్కి ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో నియోజకవర్గం విద్యుద్దీప కాంతులతో వెలిగిపోతోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. న్యూ రాజరాజేశ్వరిపేట వంతెనపై ఏర్పాటు చేసిన కొత్త విద్యుత్ లైట్లను డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవీ రాజారమేష్ తో కలిసి బటన్ నొక్కి శనివారం ఆయన ప్రారంభించారు. నిత్యం వందలాది మంది సంచరించే వంతెనపై నూతన లైటింగ్ వ్యవస్థ ద్వారా రాత్రుళ్లు ప్రమాదాలను నివారించడంతో పాటు కాలనీవాసులకు భద్రత ఏర్పడుతుందని మల్లాది విష్ణు తెలిపారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా గాఢాంధకారం అలుముకుందని.. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే చివరి కాలనీ వరకు విద్యుత్ వెలుగులు ప్రసరిస్తున్నాయన్నారు. ఇప్పటికే ఉడాకాలనీ, నందమూరి నగర్, న్యూ ఆర్.ఆర్. పేట, గవర్నమెంట్ ప్రెస్ సెంటర్ సహా పలు సమస్యాత్మక కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లతో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెల్లడించారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పదుల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు, వందల సంఖ్యలో విద్యుత్ దీపాలు అమర్చినట్లు చెప్పారు. ముఖ్యంగా దాబా కొట్ల సెంటర్ నుంచి కండ్రిక చౌరస్తా వరకు రూ. 24 లక్షల వ్యయంతో 2.5 కి.మీ మేర ఏర్పాటు చేసిన మల్టీ కలర్ డెకరేటివ్ రోప్ లైటింగ్ సిస్టం చూపరులను విపరీతంగా ఆకట్టుకుంటోందని తెలిపారు. ఇంకా ఎక్కడైన సమస్యలు ఉన్నట్లయితే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని వాటన్నింటినీ తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఈఈ(ఎలక్ట్రికల్) వెంకటేశ్వరరెడ్డి, డీఈ ఫణీంద్ర కుమార్, డివిజన్ కోఆర్డినేటర్ కాళ్ల ఆదినారాయణ, వీఎంసీ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్యసేవలు అందించటమే ఆరోగ్య సురక్ష లక్ష్యం: వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్



చీరాల, అక్టోబర్ 07, ప్రజాపాలన : ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించ టమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని, వైఎస్సార్సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలం, తోటవారిపాలెం-2 సచివాలయం పరిధిలో జరిగిన, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో పరిశీలించి, ఆరోగ్య సురక్ష సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీఓ నేతాజీ, వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాదిఅంకాళ రెడ్డి, ఆర్బికే చైర్మన్ కావూరి రమణా రెడ్డి, చీరాల మండలం జేసీఎస్ ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు, జిల్లా ప్రధానకార్యదర్శి బండారు శివపార్వతి, నాదెండ్ల కోటే శ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీను, అందే సాంబశివరావు, గోలకారం సాంబశివరావు, గుమ్మడి చిన్నబాబు, బుర్ల మురళి, మాచర్ల ఆంజనేయు లు, షేక్ మస్తాన్, కొండవీటి శ్రీను, దేగల వెంకటేశ్వర్లు, గందూరి వెంకట్రావు, పిట్టు పోలయ్య, శీలం వెంకటేశ్వరమ్మ, గుత్తి శ్రీనివాసరావు, మేడికొండ బాబూరావు, మురికిపూడి శంకర్, చెన్నంశెట్టి హరి, దామర్ల నరసింహారావు, భోగిరెడ్డి నాగరాజు రెడ్డి, తోట కోటేశ్వరరెడ్డి, బోదాటి చంద్రశేఖర్, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రవేశపెట్టిన మరో అత్యద్భుత పథకం ఆరోగ్య సురక్ష: వైఎస్సార్ సిపి చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు



వేటపాలెం, అక్టోబర్ 07, ప్రజాపాలన : ప్రజా సంక్షేమానికి, ప్రజా శ్రేయస్సుకై నిరంతరం శ్రమిస్తూ, రాష్ట్ర ఆర్థిక సంక్షేమ పరిస్థితుల్లోనూ, పే ద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగనన్న, ప్రవేశపెట్టిన మరో అత్యద్భుత పథకం ఆరోగ్య సురక్ష అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. వేటపాలెం మండలం, వేటపాలెం-3 సచివాలయ పరిధిలో, జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, ఇంచార్జ్ కరణంవెంకటేష్ పాల్గొని, వైద్యశిబిర నిర్వహణ తీరును పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్వర్ధన్, ఈఓఆర్డి రాజ్యలక్ష్మి, వైసిపి వేటపాలెం మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇంచార్జ్ లేళ్ల శ్రీధర్, ఆర్బికే చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు,అందే కృష్ణ, జిడుగు మస్తాన్, కర్ణ ప్రసాద్, కజ్జి, ఆవుల అశోక్, సాలేహా, సాధు రాఘవ, పిట్టు హనుమంతరావు, సజ్జ పవన్, ఏపీఎం శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్న రావాలి




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని గోపవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది రాష్ట్రంలో ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. దాసరి సుధా పేర్కొన్నారు, శనివారం గోపవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని దే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఉ ద్దేశం అని అన్నారు గడిచిన నాలుగు సంవత్సరాలలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించాలన్నారు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసే 2024 ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఖుషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, జె సి ఎస్ కన్వీనర్ పుల్లయ్య, ఎంపీటీసీ రాజేశ్వర్, సీనియర్ నాయకులు శ్రీరాములు, మల్లేష్,హరికృష్ణ రెడ్డి, యూత్ లీడర్ సుధాకర్, మాజీ సర్పంచ్ గుమ్మడి, బూత్ కన్వీనర్ వాలంటరీలు గృహ సారుదులు సచివాల కన్వీనర్లు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీకి పుట్టగతులుండవ్..

### 25వ రోజు దీక్షలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతి నిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నరసరావుపేట నియోజకవర్గంలో "బాబుతో నేను" అనే నినాదంతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 25 రోజుకు చేరాయి. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆదేశానుసారం గ్రామ,వార్డ్, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. సైకో పోవాలి-సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ రిలే దీక్షల్లో నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ పాల్గొన్నారు. చంద్రబాబుకు తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవ్యవస్థ అవినీతిపరులకు అండగా నిలిచి నిజాయితీపరులను వేదిస్తున్నారన్నారు. సైకో మనస్తత్వం ఉన్న సీఎం జగన్ పైశాచిక ఆనందం కోసం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. చంద్రబాబు సభలకు భారీగా వస్తున్న జనంను చూసి జగన్ రెడ్డికి,మంత్రులకు మతి భ్రమించిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయమన్నారు. జైలులో ఉన్న చంద్రబాబుకు రక్షణ లేదని ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా దీక్షాదారులకు డా. చదలవాడ అరవింద బాబు పూలవూలలు వేసి దీక్షలు ప్రారంభించగా టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,బొడ్డపాటి పేరయ్య,కొల్లి వెంకటేశ్వర్లు, పామిడి జగన్నాథం,కొల్లి బ్రహ్మయ్య,వాసిరెడ్డి రవి దీక్షా దారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసా రాంబాబు,టీడీపీ నాయకులు బండరువల్లి విశేశ్వరావు, ఇండ్లమూరి రామారావు,పునాటి శ్రీనివాస్ రావు,కడియం కోటి సుబ్బారావు,జాన్ సైదా,మన్నన్ షరీఫ్,నాగూర్, శాఖమూరి రామ్మూర్తి, అత్తలూరి సాంబశివరావు, చుక్కపల్లి చంద్రమౌళి, అల్లూరి శ్రీనివాసరావు,గాడిపార్తి సురేష్,జాగార్లమూడి హనుమాతరావు,పల్లెల నాగిరెడ్డి,అబ్బురి శ్రీనివాసరావు,గడిపార్తి నరసింహారావు,వసంత ఎల్లమంద,మేకల సైదరావు,కోవూరి బాబు,మీరవాలి, మొహమ్మద్ రఫీ,రహమాన్,మదీనా ఖాజా,తాళ్లపనేని బ్రహ్మయ్య, గాడిపార్తి పాపారావు, మాబు, నల్లపాటి చిన్న సుబ్బయ్య,బోల్లేపల్లి హనుమాతరావు,బాషా,తిరుమలరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కుంచాల అంకమ్మ,గుండాల దేవదాస్, దేవరకొండ సుబ్బారావు,చుంద్రు వెంకటేశ్వర్లు,గంగవరపు వేరంజన్,వెజిండ్ల శ్రీనివాసరావు, కేతిరెడ్డి నాగరాజు,నారాపోలు గురవయ్య, మేదరమెట్ల వేణు, భువనగిరి గురవయ్య,కూరగుంట్ల చిన్న యేసు,అడపాల్ శ్రీనివాసరావు, చామకూరి వెంకటరావు,చికలి మస్తాన్,కరీం, సుభాని,మస్తాను వలి,ఖలీల్, సయ్యద్ బాషా,డా"పీర్ సాహెబ్, దుర్గ గణేష్,కందిమల్ల వీరప్పయ్య, గిద్దల వెంకటేశ్వర్లు,చింతిరాల బాలు,కొండేపోగు సునీల్ రాజు,ఉప్పలపాటి రంగయ్య,శిఖినం అమర్నాథ్,రవి,కావూరి శ్రీనివాసరావు,బ ాలస్వామి, మహేష్, కనుమూరి రాజ్యలక్ష్మి,జల్లపల్లి శేషమ్మ,ఉడతా రాజ్యలక్ష్మి,ఉడతా వెంకట రమణ,వాణికుంట సైదమ్మా,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా పలు రూపాల్లో ఆందోళనలు



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి. : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 23వ రోజైన గండేపల్లి మండలం నుంచి విచ్చేసిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు రిలే నిరహార దీక్షలు చేశారు. ఈ దీక్షా శిబిరానికి సంఘీభావం గా జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి కుమార్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. జ్యోతుల నెహ్రూ రవికుమార్ మాట్లాడుతూ, చంద్రబాబునాయుడుకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులను బనాయించారని నెహ్రూ ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాని ముఖ్యమంత్రి..ప్రతిపక్షాల పట్ల కక్షధోరణితో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సైకో పోవాలి..బాబు రావాలి అంటూ నినాదాలు చేశారు. మందలపు రవి మాట్లాడుతూ చంద్రబాబు ఈనెల తొమ్మిదో తేదీన విడుదలయ్యే అవకాశం ఉందని కానీ ఈ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి చంద్రబాబునాయుడు అరెస్టు చేస్తే ఆయన బెయిల్ కోసం కాకుండా కేసులు కొట్టివేయమని ఇన్నాళ్ళ పోరాడుతున్నారని రేపు సోమవారం లండన్ నుంచి ప్రత్యేక న్యాయవాది వచ్చి ఈ కేసును వాదిస్తారని ఆయనతో పాటు రుద్రా తదితరులు ఈ కేసు పై న్యాయమూర్తికి వాదనలు వినిపిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, తెలగ రెడ్డి భద్ర రావు, కుంచే రామకృష్ణ, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, కోనపైడియా, శీలామంతులు వీరబాబు, పైని వెంకటేశ్వరరావు, బోండా శ్రీనుబాబు, గోలి కొండలరావు, పోలిన సత్యనారాయణ, ముత్యాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలలో విన్నర్స్ గా నిలిచిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు



చీరాల, అక్టోబర్ 07, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు, క్రికెట్, వాలీబాల్ జాతీ య స్థాయి పోటీలలో విన్నర్స్ గా నిలిచి, జాతీయస్థాయిలో కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వంగా ఉందని, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు లు హర్షం వ్యక్తం చేశారు. కె.హెచ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి,గుంటూ రులో ఇటీవల సంకల్ప్-2కె 23 సందర్భంగా, జరిగిన జాతీయ స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో, వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 22 జట్లతో పోటీ పడి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల జట్టు యస్.ఆర్.కె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి జట్టుపై, ఫైన ల్స్ లో గెలిచి, విన్నర్స్ గా నిలిచారని, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్. మొయిద వేణుగోపాలరావు తెలిపారు. వాలీబాల్ జట్టులో మల్లి కార్జున రెడ్డి, శివా రెడ్డి, తేజా, హరికృష్ణా రెడ్డి, విష్ణు, ఆంద్రూస్, సాయి, రేవంత్, సాయి కృష్ణ, శ్రీను ల జట్టు ఈ పోటీలలో పాల్గొన్నట్లు, కళా శాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. సంకల్ప్-2కె23 సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీ లలో క్రికెట్ పోటీలలో పాల్గొన్న 20 జట్లతో పోటీపడి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల జట్టు ఆర్.వి.ఆర్ అండ్ జెసి, గుంటూరు జట్టు పై, ఫైనల్స్ లో గెలిచి, విన్నర్స్‌గా నిలిచినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్.మొయిద వేణుగోపాలరావు తెలిపారు. క్రికెట్ జట్టులో వెంకటేష్, నవీన్, రేవంత్, అరుణ్, రోహన్, వసీం, లోకేష్, వినయ్, లక్ష్మణ్, విజయ్, సౌమిత్, రేవంత్, శివకిరణ్ జట్టు ఈ పోటీలలో పాల్గొన్నట్లు, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి, వివిధవిభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొని వాలీ బాల్, క్రికెట్ జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## సేవా దృక్పథంతో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి: వైఎస్సార్ సిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, అక్టోబర్ 07, ప్రజాపాలన : వ్యాపార దృక్పథంతో కాకుండా, సేవా దృక్పథంతో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని, ఆహార పదార్థాల నాణ్యతవిషయంలో రాజీ పడవద్దని, వైఎస్సార్ సిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు మెప్మా అధికారులకు సూచించారు. చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో, మెప్మా వారి ఆధ్వర్యంలో, నూతనంగా ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ కరణం వెంకటేష్ పాల్గొని, రిబ్బన్ కత్తిరించి, క్యాంటీన్ ను ప్రారంభించారు. క్యాంటీన్లో లభించే ఆహార పదార్థాల వివరా లను అడిగి తెలుసుకుని, పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మెప్మా సీఎమ్ఎమ్ సుబ్రమణ్యం, సి ఓ లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 08,అక్టోబరు 2023

# సైన్స్‌కు, సమాజానికి స్వామినాథన్ జీవితం అంకితం

తొంభై ఎనిమిదేళ్ళ ఎం.ఎస్.స్వామినాథన్ మరణం వేలాదిమంది సాధారణ ప్రజల దు:ఖానికి దారితీసింది. వారిలో ఎక్కువమంది గ్రామీణ భారతదేశంలో వ్యవసాయ పంటలు, పశుపోషణ, అటవీ సంపద, మత్స్య సంపద సృష్టిలో నిమగ్నమై ఉన్న పేదలే. శోక సంద్రంలో మునిగిన పేదలలో మహిళలే అధిక శాతంగా ఉన్నారు. శాస్త్ర, విజ్ఞాన, మేధో రంగాలకు చెందిన అనేక మంది ఆయన లేని లోటును పూడ్చలేని నష్టంగా భావిస్తున్నారు. ప్రింట్, టెలివిజన్, డిజిటల్ మీడియాలో ఆయన గురించి చేస్తున్న వ్యాఖ్యానాలు, ఇస్తున్న సమాచారం తక్కువైనప్పటికీ, వ్యవసాయ రంగానికి, ఆహార భద్రతకు ప్రొ.స్వామినాథన్ చేసిన విశిష్ట సేవలను దాదాపు అందరూ ఏకరీతిన ప్రశంసించారు. అనేక క్షేత్రాలలో ఎం.ఎస్.స్వామినాథన్ విశేషమైన సామర్థ్యాలకు వాస్తవంగా ఇదొక సాక్ష్యం. ఆయన తన జ్ఞానానికి మించిన శాస్త్రీయమైన రచనలు ఎన్నో చేశారు. అంతే కాకుండా, తను చేపట్టిన పనికి విధానాలతో పాటు సాంకేతికతను కూడా అనుసంధానం చేశారు. శాస్త్ర ఆధారిత వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధిలో అద్భుతమైన కృషి చేసిన ఆయన...సంస్థలను నిర్మించడం లోను, నిర్మించడానికి సహాయం చేయడంలోనూ అద్భుతమైన పాత్ర పోషించారు. అంతేకాక శాస్త్రవేత్తలు, రైతులు ఒక్కచోటకు చేరి పరస్పరం నేర్చుకోవడానికి స్థలాన్ని కూడా సమకూర్చారు. విధాన నిర్ణేతలు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వేతర అట్టడుగు అభివృద్ధి కార్యకర్తలతో నిత్యం సంబంధాలు కలిగి ఉన్నారు. ఎం.ఎస్.స్వామినాథన్ వ్యవసాయ శాస్త్రాలకు అందించిన సేవలు అనేకం మీడియాలో ప్రసారమైన నివాళుల ద్వారా బయటకు వచ్చాయి. ఆయనను ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించారు. భారత దేశంలో, ప్రపంచంలో ఆకలిని నిర్మూలించాలన్న లక్ష్యానికి ఆయన కట్టుబడి ఉన్నారు. ఎం.ఎస్.స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్)లో 2005లో చేసిన చక్కటి ప్రసంగంలో పరిశోధనా పరిణామంతోపాటు అందరికీ ఆహారం, అందరికీ పోషకాహార భద్రతా విధానంపై ఒక స్పష్టమైన దృష్టికోణాన్ని వెల్లడించారు. జనాభా పెరుగుదల రేట్లు, ఆహారోత్పత్తి మధ్య సమతుల్యత నిర్వహణలో 1960ల హరిత విప్లవం ఆశాజనకమైన సందేశాన్ని అందించిందని ఆయన అన్నారు. 1960వ దశాబ్దం మధ్య కాలం నుండి చివరి వరకు శాస్త్ర విజ్ఞానానికి, వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతికి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తిస్తూ...భారత దేశంలో శాస్త్ర విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ విధానాలకు మధ్య ఉండే సమన్వయానికి హరిత విప్లవం ఒక ఉదాహరణ అని స్వామినాథన్ పేర్కొన్నారు. వరిలో హరిత విప్లవానికి చైనా పుట్టినిల్లు అని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత అంతర్జాతీయ క్రమంలో తీవ్రమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను గుర్తించినప్పటికీ, ఆయన దృష్టిలో శాస్త్ర విజ్ఞానం, దాని సామాజిక అన్వయింపులే ప్రాథమికమైనవి. 1968 తొలి నాళ్ళలో తక్కువ భూమిలో లేదా తక్కువ ఖర్చుతో, సాధ్యమైనంత ఎక్కువ దిగుబడిని సాధించాలనే లక్ష్యంతో చేసిన వ్యవసాయానికి సంబంధించిన పర్యావరణ సమస్యల తీవ్రత గురించి 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్'లో చేసిన ప్రసంగంలో స్వామినాథన్ హెచ్చరించారు. మూడు దశాబ్దాల క్రితం అంటే 1990లో "సతత హరిత విప్లవం" అనే భావనపై ఆయన ఇలా చెప్పారు: 'కొద్దిపాటి సాగుభూమి, వనరులు సరిగా లేని రైతులున్న దేశాలకు, పర్యావరణ లేదా సామాజిక ప్రమాదం లేకుండా శాశ్వతమైన ఉత్పాదక పెరుగుదల అవసరం. హరిత విప్లవం అనేది పర్యావరణ, ఆర్థిక సూత్రాలు, సామాజిక, లింగ సమానత్వ సూత్రాలలో పాతుకుపోయిన సతత హరిత విప్లవంగా మారాలి." సుస్థిర వ్యవసాయంలో తలెత్తుతున్న సవాళ్ల గురించి 2005లో చేసిన ప్రసంగంలో స్వామినాథన్ ఇలా అన్నారు: "హరిత విప్లవం నుండి సతత హరిత విప్లవ మార్పుకు అవసరమైన నమూనా సూత్రాన్ని సాధించడంలోని మన సామర్థ్యం, భూతాపం (గ్లోబల్ వార్మింగ్), సముద్ర మట్టం పెరుగుదల సవాళ్ళను ఎదుర్కోవడంలోని మన సామర్థ్యాలు... సేంద్రియ వ్యవసాయం, నూతన జన్యు శాస్త్రాల మధ్య సామరస్యాన్ని ఏర్పరచే మన సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. సరిహద్దు సాంకేతికతలలో నాణ్యమైన వాటిని ఉపయోగించడం ద్వారా, వాటిని పర్యావరణ విజ్ఞానం గల మన ఉన్నతమైన వారసత్వంతో కలపడం ద్వారానే ఆ విధమైన సవాల్‌ను ఎదుర్కొనవచ్చు. సతత హరిత విప్లవం కోసం అవసరమైన పర్యావరణ సాంకేతికతలు, మన భవిష్యత్ వ్యవసాయాన్ని రూపొందించడానికి అవసరమైన మన వ్యూహానికి దిగువ రేఖగా ఉండాలి."వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) సంబంధించి, స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్' చేసిన ముఖ్యమైన సిఫార్సుల చుట్టూనే 2005 నుండి ఒక బహిరంగ చర్చ నడుస్తోంది. కనీస మద్దతు ధరపై స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని...ఐదు వందలకు పైగా రైతు సంఘాల భాగస్వామ్యంతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన నడిచిన చారిత్రాత్మక రైతు ఉద్యమం డిమాండ్ చేసింది. వారి ప్రధానమైన డిమాండ్లలో ఎం.ఎస్.పి కూడా ఒకటి. నేడు, స్వామినాథన్ రూపొందించిన కనీస మద్దతు ధర ఫార్ములా, దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతుల వద్దకు చేరి, వారి కుటుంబాల్లో ప్రతిధ్వనిస్తున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వివాదాస్పద రైతు చట్టాలను...చారిత్రాత్మక రైతాంగ పోరాటం కారణంగా రద్దు చేయాల్సి వచ్చింది. రైతులు సాధించిన గొప్ప విజయమిది.వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పురోగతికి, అంతే సమానంగా విధాన నిర్ణయాలకు స్వామినాథన్ అపారమైన సహాయ సహకారాల్ని అందించారు. ఆయన ముందుండి నడిపించిన హరిత విప్లవం శాస్త్ర విజ్ఞానంలో లోతుగా పాతుకుపోయింది. అదలా కొనసాగుతూనే ఉండాలి. హరిత విప్లవం, సతత హరిత విప్లవాలకు అవతల, కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తికి మాత్రమే కాక ఆహార భద్రత, పోషకాహార భద్రతకు కూడా స్వామినాథన్ సహకారం అందించారు. ఓ దశాబ్దం క్రితం జాతీయ ఆహార భద్రతా చట్టం ఆమోదం పొందడంలో ఆయన చేసిన కృషి కీలకమైనది. స్వామినాథన్ మొదటి నుంచి లింగ సమానత్వంపై కేంద్రీకరించి కృషి చేశారు. ఆయన వ్యక్తిగత లక్షణాలు ...విభిన్న సంస్థలు, నిర్మాణాలు, వ్యక్తులతో (కేవలం వ్యవసాయం కోసమే కాక, వ్యవసాయ రంగానికి చెందిన ప్రజల కోసం కూడా) పని చేసే వీలు కల్పించాయి. చివరగా, రెండు దశాబ్దాల పాటు నేను స్వయంగా పరిశీలించిన స్వామినాథన్ వ్యక్తిగత లక్షణాలు అత్యంత అసాధారణ మైనవి. ఆఖరి వరకూ ఆయన వాటినే శ్వాసించారు.

# రైల్వేల ప్రైవేటీకరణ ఎవరి కోసం?

సెప్టెంబర్ 24న దేశంలో 11 రాష్ట్రాలను కలుపుతూ తొమ్మిది "వందే భారత్" రైళ్లను ప్రధాని మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అందులో మన రాష్ట్రంలో విజయవాడ-చెన్నై మధ్య ఒక రైలుండటం సంతోషం. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేల ఆధునీకరణకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైల్వేల్ని ఆధునీకరించాల్సిందే. తక్కువ సమయంలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందిస్తానంటే ఎవరు వద్దంటారు!? మరి వందేభారత్ రైలులో అన్ రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్లు ఎన్ని? మధ్యతరగతి ప్రయాణించే స్లీపర్ కోచ్‌లు ఎన్ని? ఒక్కటీ లేదు. ఎవరి కోసమీ "వందే భారత్"లు? డబ్బు పెట్టి ప్రయాణించగలిగే వారి కోసమా? పేద, మధ్యతరగతి వారి కోసమా? భారత రైల్వేల ప్రధానోద్దేశానికే తూట్లు పొడవడం తప్ప మరోటి కానే కాదు.సామాన్య మధ్యతరగతి వారికి కూడా అందుబాటులో ఉండే ధరల్లో, సౌకర్యవంతంగా "గరీబ్ రథ్" లాంటి రైళ్లను నడిపితే కొంతలో కొంతైనా ప్రయోజనమేగదా! వందేభారత్‌లో విజయవాడ-చెన్నై టిక్కెట్టు చార్జి రూ.1,185. ఎగ్జిక్యూటివ్‌లో అయితే రూ. 2,140. మరి పినాకిని ఎక్స్‌ప్రెస్ ఏసీ చైర్ కారుకు రూ.625, ఆర్డినరీ సీట్‌లో రూ.180. సామాన్య, మధ్యతరగతి ప్రయాణించేలా పినాకినిలో ధరలుంటే వందే భారత్‌లో ప్రయాణం ఉన్నత శ్రేణిలో ఉన్న వారికే వీలవుతుందనేది వాస్తవం.

**ఆధునీకరణ బాధ్యత లోపం ఎవరిది?**

ఈ సంవత్సరం జూన్ 2న ఒడిశాలోని బాలాసోర్ రైలు దుర్ఘటన 3 దశాబ్దాల తర్వాత జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదం. 300 మంది అమాయక ప్రయాణికులు చనిపోయారు. 2 వేల మంది గాయపడ్డారు. ఎవరు దీనికి బాధ్యులు? రైల్వేల ఆధునీకరణకు నిధులివ్వని కేంద్ర ప్రభుత్వం కాదా?ఈ తొమ్మిదేళ్లలో రైలు ప్రయాణించే దూరం 125 శాతం, ప్రయాణికుల సంఖ్య 146 శాతం పెరిగింది. రైల్వే వేగం పెరిగింది. కానీ కార్మిక-ఉద్యోగుల సంఖ్య తదనుగుణంగా పెరగకపోగా 20 లక్షల నుండి 12.50 లక్షలకు తగ్గింది. సిబ్బందిపై పని భారం పెరిగింది. రైళ్ల వేగానికి అనుగుణంగా ట్రాక్స్ ఆధునీకరణ జరగలేదు. రైల్వే ట్రాక్‌ల నిర్వహణ కోసం 1990లోనే 4 లక్షల మంది సిబ్బంది ఉంటే...రైళ్ల సంఖ్య, వేగం పెరిగిన నేటి పరిస్థితిలో సిబ్బందిని 2 లక్షలకే కుదించారు. సిబ్బందిని పెంచకపోగా కుదింపు ప్రజా భద్రతకా? ప్రమాదాలు పెరగడానికా? రైల్వేల భద్రత కోసం ఏర్పరచిన "రాష్ట్రీయ రైల్ సంరక్షణ కోష్" (ఆర్.ఆర్.ఎస్.కె)కు ప్రతి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వుండగా భద్రతకు మోడీ ఇచ్చింది ఈ ఆరు సంవత్సరాల్లో రూ.3,300 కోట్లే. రైలు ప్రమాదాలు జరగకుండా రైలింజన్‌కు అమర్చే భద్రతా యంత్రం 'కవచ్'ను 2022 మార్చి నాటికి 65 ఇంజన్లకు మాత్రమే అమర్చారు. అంటే మోడీ గారి ఆధునీకరణ ఉవాచ నిజమేనా? ప్రజల్ని మభ్య పెట్టడానికి తప్ప!మోడీ హయాంలో రైల్ యాక్సిడెంట్లు పెరుగు తున్నాయి. 2021-2022 సంవత్సరంలో 22 జరిగితే, 2022-23లో 48 జరిగాయి. లెవెల్ క్రాసింగులు, సిగల్ పాయింట్లు, ట్రాక్ నిర్వహణ, రైల్వే బ్రిడ్జీల ఆధునీకరణ, సిబ్బంది పెంపు మొదలైన భద్రతా




చర్యలకు ప్రాధాన్యత ఏది? పైగా ఆధునీకరణ కోసం నిధులు కావాలంటే ప్రైవేటీకరణే శరణ్యమని మోడీ సెలవిస్తున్నారు. 2014 నుండి 2023 వరకూ ఎంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఎన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు రైల్వేలో పెట్టారో కేంద్రం చెప్పగలదా?!

**సామాజిక బాధ్యతలో భారత రైల్వే**

రైల్వేల స్థాపనలో ప్రధానోద్దేశం చౌకగా రవాణా, ఎక్కువ సౌకర్యం, భద్రత, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, ఆస్తుల పునర్‌నిర్మాణం, తక్కువ కాలుష్యం, సమర్థవంతమైన-భద్రతా సేవలందించడం. ఈ లక్ష్యాలను ప్రైవేటు వ్యక్తులు ఆరు నూరైనా ఇవ్వలేరు. ప్రైవేటు సంస్థల ప్రధాన ధ్యేయం లాభార్జనే తప్ప సమగ్ర ప్రజా సేవా దృక్పథం ఉండదుగాక ఉండదు. 2020-21లో రైల్వేల రవాణా 124 కోట్ల టన్నులు (జాతీయ సరుకు రవాణాలో ఇది 30 శాతం). ప్రయాణీకుల సంఖ్య 808.60 కోట్లు. అంటే రోజుకు 2.50 కోట్ల మంది. రైల్వేకున్న భూమి 11 లక్షల ఎకరాలు. అందులో 2 లక్షల ఎకరాలు ఖాళీ స్థలాలు. వీటి విలువ పాత పుస్తక విలువ ప్రకారమే రూ.7 లక్షల కోట్లు. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ ఉంటుంది. ఇంత విస్తారమైన సంపదపై కార్పొరేట్ల డేగ కన్ను పడింది. ఆ తోడేళ్లకు రైల్వేను బలివ్వడానికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని చాలా స్పష్టంగా తెలుస్తోంది. రైల్వే ప్రయాణీకులకు రూ.100 టికెట్టుపై రూ.47 సబ్సిడీ ఇస్తున్నది. సరుకు రవాణా-ప్రైవేటు రవాణా కన్నా 60 శాతం తక్కువ. అంటే రైల్వేలో ప్రయాణ-వస్తు రవాణా అత్యంత చౌక అన్నమాట. ఇదికాక వృద్ధులు, వికలాంగులు, రోగులు, విద్యార్థులు, క్రీడాకారులు, రైతులు, మహిళలు, కళాకారులకు సీజనల్ టిక్కెట్ల ద్వారా, రాయితీలివ్వడమేకాక ఆఖరికి ప్రజా ప్రతినిధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది.రైల్వేలో 2019-20 లెక్కల ప్రకారం 2.60 లక్షల మంది దళితులు, 98 వేల మంది ఎస్టీ పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. తద్వారా సామాజిక న్యాయానికి రైల్వే కట్టుబడి కృషి చేస్తున్నది. ఈ సామాజిక బాధ్యతని ప్రైవేట్ సంస్థలు వహించగలవా? వృద్ధులు తదితరులకిచ్చే రాయితీలను ప్రైవేటువారి కోసమే కరోనా వంకతో రద్దు చేశారు మోడీ. మన ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలకు, వందేభారత్ రైలు ఛార్జీలు ఇతర ఏసీ ప్రయాణాల ధరలతో పోలిస్తే 2-3 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ భారం ప్రజలేగా మోయాల్సింది!

**నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి)**

సామాజిక సేవా దృక్పథంతో పని చేస్తున్న రైల్వేలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడానికి సుతరామూ సిద్ధపడటం లేదు. కానీ ప్రైవేటు వ్యక్తులు పెట్టుబడులు లేదా రైల్వే ఆస్తులు మార్కెట్ రేటుకు కొనుగోలు చేయలేరని సులువైన విధానాన్ని అమలు జరుపుతున్నది. 2031 నాటికి మౌలిక వసతుల కోసం ఆదాయం సమకూర్చుకోవడానికి మొత్తం 8 రైల్వే యంత్రాలు, పరికరాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలను, 50 శాతం స్టేషన్లని, 68 వేల కిలోమీటర్ల ట్రాక్‌ని, 500 ప్రయాణీకుల రైళ్లను 12 క్లస్టర్ల ద్వారానూ, 300 గూడ్స్ షెడ్లను మోనిటైజేషన్ పేరుతో 35 నుండి 99 సంవత్సరాలకు దేశ, విదేశీ సంస్థలకు కేవలం నామమాత్రపు లీజుకివ్వడానికి పూనుకుంది. ఈ కార్పొరేట్లు పెట్టుబడి ఖర్చులివ్వరు. వారికి వచ్చే ఆదాయంలో వాటా మాత్రం అసలే ఇవ్వరు. ప్రయాణీకుల టిక్కెట్టు చార్జీలు, సరుకు రవాణా చార్జీల్ని వారి ఇష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవచ్చు. అంటే రైల్వే సొమ్మేమో భారతీయులది. సోకు కార్పొరేట్లదన్నమాట. వీరు చౌకగా టికెట్ ధరలు నిర్ణయిస్తారా? దేశ ప్రజలకు చౌకగా, లాభదాయకంగా రైల్వేలను నడుపుతారా? భారత్ ప్రజలు, రైల్వే ఉద్యోగులు తీవ్రంగా ఆలోచించాలి. ప్రయాణ భద్రత ఇక ఎండమావే. ఇప్పటికే వందేభారత్ రైలు వెళ్లిన గంట వరకూ భారత్ రైళ్లు నడపడానికి వీల్లేదనే ఆంక్ష. ఇది ప్రైవేటు కాంక్షే తప్ప ప్రజా సౌకర్యం కోసం కాదని ఇట్టే అర్థమవుతోంది.ప్రైవేట్ కంపెనీలకు రైల్వేలను అప్పజెప్పిన ఇంగ్లాండ్, అర్జంటీనా తదితర దేశాల అనుభవం చూస్తే... చార్జీలు 2-3 రెట్లు పెంచారు. సకాలంలో రైళ్లు నడవలేదు. యాక్సిడెంట్లు పెరిగాయి. లాభసాటిగా లేని అనేక స్టేషన్లు మూతపడ్డాయి. వివేక్ దేబ్రారు సిఫార్సు ప్రకారం 50 శాతం కూడా ఆదాయం రాని స్టేషన్లు మూసేస్తారు. రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంత రైల్వే స్టేషన్లు ఖాయంగా మూతపడతాయి. ఆ ప్రజలకు రైలు రవాణా ఇక అందుబాటులో ఉండదు. ఖర్చు, కార్పొరేట్ లాభాలు కలుపుకొని చార్జీలు నిర్ణయించాలని సిఫార్సు చేసింది. ఇది దేశ ప్రజల ప్రయోజనాల కన్నా కార్పొరేట్ల లాభాలు, ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడమే. ఒకటి, రెండు ఉదాహరణలను పరిశీలిస్తే.. వందే భారత్ రైలు చార్జీలను, ఇతర ఎక్స్‌ప్రెస్ ఏసీ కోచ్‌లో రైలు చార్జీలకు తేడా రెండు, మూడింతలుంది. వందేభారత్ రైలు ఇంజిన్లను బీహార్‌లోని మధెపురా రైల్వే కర్మాగారం రూ. 11.5 కోట్లకు నిర్మిస్తే అదే సాంకేతిక పరిజ్ఞానరతో జర్మనీ సీమెన్స్ కంపెనీ నుండి రూ. 20 కోట్ల ఖరీదుకు కేంద్ర ప్రభుత్వం కొనడానికి ఒప్పందం చేసుకుందంటే లాభం ఎవరికి? నష్టం మాత్రం ప్రజలకు. వందేభారత్ కోచ్‌లను 18 మాసాల్లో చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 2018 లోనే 160 కి.మీ వేగంతో ప్రయాణించే దానిని "ట్రైన్ 18" పేరున రూ. 98 కోట్లకు తయారు చేసింది. మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ యు.పి.లో రాయబరేలీలో 1000 ఎల్‌హెచ్‌బి కోచ్‌లు తయారుచేసే సామర్థ్యం ఉంటే దానిలో 150 కన్నా ఎక్కువ ఉత్పత్తి చెయ్యరాదని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీజేసిందంటే మోడీ గారి 'మేకిన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్'లకు అర్థం ఏమిటి? రూ. 40 వేల కోట్ల కాంట్రాక్ట్ అమెరికా కంపెనీ జనరల్ మోటార్స్‌కి మోడీ డీజిల్ ఇంజన్ల తయారీ ఆర్డర్‌కి ఒప్పందం చేసుకున్నారు. కానీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోని డీజిల్ లోకోమోటివ్ వర్క్‌షాపు రూ. 20 వేల కోట్లకే తయారు చేయగలదని రైల్వే బోర్డు సభ్యుడు ఆచార్య చెప్పారంటే...మోడీ గారికున్న 56 అంగుళాల ఛాతీ భారత ప్రజల ప్రయోజనాల కోసమా? విదేశీ కంపెనీలకు భారత ప్రజల సంపదని ధారాదత్తం చేయడానికా? అందుకే రైల్వేల ప్రైవేటీకరణ, మోనిటైజేషన్ దేశ ప్రయోజనాల కోసం కాదు. దేశ ప్రజల సంపదని కార్పొరేట్లకు దోచిపెట్టడానికే! ఇది ఒక్క రైల్వేలోనే కాదు. మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీగానీ, పబ్లిక్ సెక్టార్లుగానీ భూగర్భ ఖనిజ సంపద నుండి అంతరిక్ష స్పెక్ట్రం వరకూ కార్పొరేట్లకు కట్టబెట్టడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం. దీనిని అడ్డుకోవాలంటే....కార్పొరేట్ల కొమ్ము కాస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెనువెంటనే సాగనంపడమే భారత ప్రజల ముందున్న తక్షణ మార్గం. లేకుంటే దేశ ప్రజల బతుకులు బుగ్గిపాలవ్వడం ఖాయం. తస్మాత్ జాగ్రత్త.

# విభజించు-పాలించు !

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పున:పంపిణీ చేయాలంటూ బ్రిజేష్ కుమార్ (కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2) ట్రిబ్యునల్‌కు అప్పగిస్తూ బుధవారంనాడు జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ముఖ్యంగా కరువు పీడిత రాయలసీమ ప్రజానీకానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కృష్ణా జలాల వినియోగం, పంపిణీ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించడానికి కొన్ని నిబంధనలను, విధి విధానాలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వీటి ప్రకారం పరిష్కరించాలని కెడబ్ల్యుడిటి-2కి సూచించింది కానీ ఆ వివరాలను మాత్రం వెల్లడించకపోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మూలంగా రాష్ట్ర ప్రయోజనాలకు హాని కలుగుతుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. తెలంగాణ అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపికి రాజకీయ ప్రయోజనం కలిగించడానికే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్న మాట సత్య దూరం కాదు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు కేటాయించిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. నదీజలాలు దేశ సంపద. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలన్నిటినీ సమ దృష్టితో చూడాలి. కానీ మోడీ సర్కారుకు అది కొరవడింది. పైపెచ్చు మతాల మధ్య, రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలన్న తలంపు ఎక్కువ. విద్వేష సృష్టి పరివారీయులకు వెన్నతో పెట్టిన విద్య. 'విభజించు-పాలించు' అన్న బ్రిటిష్ పాలకుల సూత్రాన్ని వారు తు.చ. తప్పక అమలు చేస్తుంటారు. ఇదీ అదే ! అంతర్రాష్ట్ర నదీజల వివాద పరిష్కార చట్టం(1956) లోని సెక్షన్ 3 ప్రకారం రాష్ట్రాలు చేసిన అభ్యర్థనలపై 2004లో కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తుది తీర్పు గెజిట్‌లో పబ్లిష్ కావలసిన సమయంలో 2014లో రాష్ట్రం విడిపోయింది. తెలంగాణ సర్కారు తమకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేటాయింపులు న్యాయసమ్మతంగా లేవని పేర్కొంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ సిఫార్సులు గెజిట్‌లో ప్రచురితం కాకున్నా నికర జలాల కేటాయింపుల ఆధారంగా ఎ.పి 512 టిఎంసీలు, తెలంగాణ 299 టిఎంసీలు వినియోగించుకునేలా తాత్కాలిక ఏర్పాటు జరిగింది. కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీ లేదా నియంత్రణపై వివాదాన్ని పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు 2015లో సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసింది. దాన్ని ఉపసంహరించుకుంటే తగిన ఉత్తర్వులిస్తామని కేంద్ర జలశక్తి శాఖ చెప్పడంతో తెలంగాణ సర్కారు అలాగే చేసింది. ట్రిబ్యునల్ కాలపరిమితి ఉన్నంతవరకు ఈ ఒప్పందం అమలులో ఉండాల్సి ఉండగా, మధ్యంతరంగా మరోసారి కృష్ణా జలాల పున: పంపిణీకి కేంద్ర కేబినెట్ తాజాగా నిర్ణయించడం ఓ వైచిత్రి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలు ప్రాజెక్టులు, సబ్ బేసిన్ల వారీగా రెండు రాష్ట్రాలు స్పష్టంగా పంచుకున్నాయి. ఇక మిగులు జలాలను ఉభయుల ప్రయోజనాలు నెరవేరేలా పంచుకోవాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని కరువు పీడిత, వెనుకబడిన ప్రాంతాలకు తాగు, సాగు నీరందించడమే లక్ష్యంగా శాస్త్రీయమైన పద్ధతిలో పంపిణీ, అలాగే నీటి నిర్వహణా షెడ్యూళ్లను నిర్ణయించాలి. అయితే, నదికి చివరన ఉన్నది ఆనాడు ఉమ్మడి రాష్ట్రం కాగా ఈనాడున్నది విభజిత ఆంధ్రప్రదేశే! అలాగే అంతర్జాతీయ జల సూత్రమైన రైపేరియన్ రైట్స్ కూడా పరిగణన లోకి తీసుకోవడం అవసరం. కీలకమైన నీటి విషయమై రైతాంగం మొత్తుకుంటుంటే రాష్ట్రంలోని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఎప్పటి మాదిరిగానే పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్నాయే తప్ప వివాదం రాజేస్తున్న కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనకపోవడం తీవ్ర ఆక్షేపణీయం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలతో అఖిలపక్ష సమావేశం వెంటనే ఏర్పాటు చేసి కృష్ణా జలాల విషయమై ఏకాభిప్రాయం సాధించాలి.

## బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ని కలిసిన నక్కా కాంతారావు



(ప్రజాపాలన న్యూస్): ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ, జిల్లా అధ్యక్షులునక్కా కాంతారావు ఆధ్వర్యంలో శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ని కలిశారు. SC ST ఉద్యోగులు ఎదురకొంటున్న సమస్యలపై చర్చించారుజిల్లా లో గ్రీవెన్స్ డే సక్రమముగా ఎక్కడా నిర్వహించడం లేదని దీనిపై దృష్టి పెట్టాలని కోరారు కోరిశపాడు మండలం పమిడిపాడు గ్రామం లో వున్న SCహాస్టల్ వాటర్ ప్లాంట్ పాడైందని దానిని వెంటనే రిపేర్ చేయించి విద్యార్థులు కు మంచి నీటి సమస్య తీర్చాలని విన్నవించారు .జిల్లా లో ఉన్న అనేక వసతి గృహలలో మంచి నీటి సమస్య ఉన్నదని అన్ని వసతి గృహలలో మంచినీటి కి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.గ్రీవెన్స్ డే నిర్వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ ని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు జగన్ మోహన్ రావు,అంబేద్కర్, రాజేష్నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజపాల్ పాల్గొన్నారు.

# ఆదరణతో కులవృత్తులకు చంద్రన్న ప్రోత్సాహం

చంద్రగిరి, అక్టోబర్ 7 (ప్రజాపాలన న్యూస్ ):: సమాజ జీవనానికి పట్టుగొమ్మలైన కులవృత్తులను వైసిపి ప్రభుత్వం కూల్చివేసిందని మేదర సంఘం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను నిరసిస్తూ చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద మండల పార్టీ నాయకులు చేపట్టిన 28 వ రోజు రిలే నిరాహారదీక్షలకు మేదర వృత్తి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలికారు. వారితో పాటూ చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మేదర కుల సంఘం వారు మాట్లాడుతూ వెలివృత్తులు ఎన్ని ఉన్నా కులవృత్తికి సాటి రావని చంద్రబాబు నాయుడు తమ కులవృత్తులకు ఎంతగానో ప్రాముఖ్యమిచ్చారని గుర్తు చేశారు. అన్ని కులవృత్తులకు ఆదరణ పథకం ద్వారా అవసరమగు



పరికరాలను ఇచ్చి ఆదుకున్నారని చెప్పారు. టిడిపి హయాంలో కులవృత్తులకు చేదోడు వాదోడుగా ప్రోత్సాహకాలు అందేవని తెలియజేశారు. మేదర కులస్తులైన తమకు అతి చౌకగా బుట్టలు అల్లుకోవడానికి అవసరమగు వెదుర్లను ఇప్పించేవారని వివరించారు. తాము అల్లిన వస్తువులను తిరిగి అమ్ముకోవటానికి ఎంతో సౌలభ్యం కల్పించారన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారాన్ని చేజిక్కించుకున్న జగన్ మాలాంటి కులవృత్తుల పైన కసి పెంచుకొని కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ కార్యాలయాలలో కనీసం కూర్చునే దానికి కుర్చీలు కూడా లేకుండా చేసిన కుల వృత్తుల ద్రోహి వైసిపి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వైసిపి కి 2024 ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని కులవృత్తులు సిద్ధంగా ఉన్నారు. తమకు ఎన్నో ప్రయోజనాలు కల్పించిన చంద్రబాబును అరెస్టు చేయటం తామంతా జీర్ణించుకోలేక పోతున్నామని తెలిపారు. వైసిపి అరాచకాలపై తమ నిరసన గళాన్ని వినిపించడానికి అవకాశం కల్పించిన చంద్రగిరి మండల టిడిపి శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పులివర్తి నాని మాట్లాడుతూ టీడీపీ పాలనలో కులవృత్తుల నుంచి ఎంతోమందిని గుర్తించి ఉన్నత పదవులు కట్టబెట్టారని గుర్తు చేశారు.


నేటి పాలనలో దైవ సమానమైన కుల వృత్తులను పూర్తిగా అణగదొక్కాని తెలియజేశారు. తాము తప్ప ఈ రాష్ట్రంలో ఏ వృత్తుల వారు సంతోషంతో వుండకూడదన్న ఏకైక లక్ష్యంతో సైకో జగన్ పాలన సాగుతున్నట్లు చెప్పారు. పలువురు కులవృత్తుల నాయకులను అక్రమ కేసులుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. నేడు కులవృత్తులకు అవసరమగు ముడి సరుకు దొరకటం కష్టంగా మారిందని, తయారు చేసిన వస్తులకు మార్కటటింగ్ సౌకర్యం కల్పించడంలో జగన్ అండ్ కో పూర్తిగా చేతులెత్తేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు కులవృత్తులకు ఎంతో గుర్తింపునిచ్చి, అగ్రదేశాల అధిపతులు సరసన కూర్చోబెట్టారని గుర్తుచేసారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నో రకాల కులవృత్తుల వారు ఉన్నారని వారంతా కూడా ప్రస్తుత పాలనలో ఎన్నో కష్టాలకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కులవృత్తులు చెప్పుకోలేనంత బాధలలో ఉన్నారని తెలియజేశారు. అందరం కలిసి 2024 ఎన్నికలలో టిడిపి ని గెలిపించి తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొని గత వైభవాన్ని తెచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన దీక్షలకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి చంద్రగిరి మండల టిడిపి సేవలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ నాయకులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని అభివృద్ధి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో సామాన్యులు, ప్రజలకు జీవనోపాధి కల్పించే విధంగా అభివృద్ధి ఉండాలని, దీనికోసం సిపిఎం కృషి చేస్తోందని అన్నారు. ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి ముఖ్యమా సంక్షేమం ముఖ్యమా అనే చర్చ నడుస్తోందని, అభివృద్ధి అనేది సమగ్ర దృక్పథంతో సాగాలని, సంక్షేమం అందులో భాగమని అన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో ఒక్కపరిశ్రమ కూడా రాలేదని, ఇటీవల జరిగిన పెట్టుబడుల సమ్మిట్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారని, అవన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయని అన్నారు. భూములు తీసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని, ఆచరణలో వాటిని బ్యాంకుల్లో కుదువపెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకుని ఎగ్గొడుతున్నారని ఆగ్రహించారు. మరోవైపు సాగు విస్తీర్ణమూ తగ్గుతోందని, అటు పరిశ్రమలు రాక, ఇటు వ్యవసాయమూ లేక రాష్ట్రం దెబ్బతినిపోతోందని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు దేనికీ సరిపోవడం లేదని, చివరకు అప్పుల పాలైన రైతులు ఆత్మహత్య చేసుకునేందుకు అవసరమైన పురుగు మందు కొనుగోలుకు మాత్రం సరిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి మూడు రోజులకు ఒక కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన కేంద్రం కౌలు రైతులను గుర్తించడం లేదని, ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయం అంటే ప్రధానంగా కౌలు రైతులేనని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక సమగ్ర ప్రాతిపదికన అభివృద్ధి జరగాలని, దీనికోసం సిపిఎంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు రచించిన దేశ స్వావలంబనకు కీలకం రైతు వ్యవసాయం అనే పుస్తకాన్ని రాఘవులు ఆవిష్కరించారు. ఈ సభలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ పురేంద్రప్రసాద్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వక్తలను వేదిక మీదకు ఆహ్వానించి సదస్సును సమన్వయం చేశారు. ఎనిమిది అంశాలపై వేర్వేరు రంగాలకు చెందిన నిపుణులు ఈ రెండు రోజుల సెమినార్లో పాల్గొంటున్నారు.

# సమాజం నుంచి పుట్టి, సమాజం లోని మార్పులని ప్రతిఫలిస్తూ “కథ” కొనసాగుతోంది.



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్. 7: కథ సమాజం నుంచి పుట్టి, సమాజం లోని మార్పులని ప్రతిఫలిస్తూ కొనసాగుతోందని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి ప్రొఫెసర్ పి.సి. వెంకటేశ్వర్లు అన్నారు. సి. ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే, ఆన్ లైన్ అవగాహన సదస్సులో శనివారం ఆయన “కథా సాహిత్యం సమాజం” అనే అంశం పై ప్రత్యేక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సంఘటనను జరిగినది జరిగినట్లు “వార్త” తెలిపితే, ఆ సంఘటన కు ఆమోదయోగ్యమైన పరిష్కారం “కథ” చూపుతుందని ఆయన తెలిపారు. అయితే, కథకు మూల వస్తువును అందించేది ‘మీడియా’ అని ఆయన అన్నారు. సమాజాన్ని అతి దగ్గరగా పరిశీలిస్తూ జరిగే సంఘటనలు, పరిణామ క్రమం వంటి వాటి పై వార్తల ద్వారా సమాచారాన్ని ప్రజలకు మీడియా అందిస్తుంటే, ఆయా అంశాలను మూల వస్తువుగా తీసుకుని రచయితలు కథలు రాస్తుంటారని ఆయన వివరించారు. కథ ద్వారా సమాజానికి పరిష్కారం చూపే బాధ్యతను రచయిత నెరవేరుస్తారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో జరిగే ప్రతి సంఘటనకు కథా రూపం ఇవ్వడం సాధ్యం కాదని ఆయన అన్నారు. ఒక సందేశం తో ముగించడం, పాఠకులను ఆమూలాగ్రంగా యేకాగ్రత తో చదివింప చేయడం ఉత్తమ కథా లక్షణాలని ఆయన తెలిపారు.అనంతరం “జర్నలిజం – సమాజం” అంశం పై జర్నలిజం డిప్లమా కోర్సు డైరెక్టర్ డా. ఎల్.వి. కె. రెడ్డి ప్రసంగించారు. జర్నలిజం ఒక సాహిత్య ప్రక్రియ గా ఆయన అభివర్ణించారు. బ్రిటిష్ ఇండియా సమయంలో అంటే, జర్నలిజం తొలి దశలో జరిగిన సంఘటనలు మాత్రమే ప్రస్తావించేదని ఆయన అన్నారు. తరువాతి దశలో పరిపాలన లోని లొసుగుల్ని, అవినీతిని బట్టబయలు చేసేదని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో జర్నలిజం పాత్ర ఉద్యమ స్థాయికి చేరుకుందని, ప్రజలను స్వాతంత్ర్య సిద్ధాంతాల వైపు ఆకర్షితులను చేసిందని ఆయన పేర్కొన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ప్రణాళికలు, ప్రగతిని ప్రజలకు చేరవేస్తూనే, అవినీతి, బంధుప్రీతి వంటి అంశాల పై యుద్ధం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. 80 వ దశకంలో ప్రైవేట్ చానెళ్లు, ప్రింటు మీడియా లో జిల్లా పేజీలు, వంటి మార్పులు చోటు చేసుకున్న అనంతరం వివిధ కారణాలవల్ల కొన్ని వర్గాల మీడియా లో అవాంఛిత ధోరణులు పెరిగి పోయాయన్నారు. స్వీయ నియంత్రణ కోల్పోవడం వల్ల బైట నుంచి నియంత్రించే ప్రమాదం ఏర్పడిందన్నారు. రాజకీయం, వ్యాపార రంగాలకు సంబంధించి అనేక ‘‘పెయిడ్ ఆర్టికల్స్’’ కనిపిస్తున్నాయన్నారు. ఆన్ లైన్ శిక్షణా తరగతులకు సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. జర్నలిజం డిప్లమో కోర్సు డైరెక్టర్ శ్రీ ఎల్.వి.కె. రెడ్డి వక్తలను పరిచయం చేశారు. సి.ఆర్. మీడియా అకాడమీ డేటా ప్రాసెసింగ్ అధికారి శ్రీ ఎం. లోవరాజు, కంటెంట్ ఎడిటర్ శ్రీ కే. శరత్ లు సమన్వయ కర్తలు గా వ్యవరించారు.

## ‘సుప్రీం’ను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు రాష్ట్రానికి వచ్చిన ప్రతి నీటిబొట్టునూ కాపాడుకుంటామని మంత్రి తెలిపారు. అన్యాయంగా తీసుకెళతామంటే ఒక్క నీటిబొట్టును కూడా వదులుకోబోమని తెలిపారు. రాజకీయంగా అన్ని విషయాల్లోనూ కేంద్రానికి వైసిపి మద్దతు ఇస్తోందని, అయినా కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది, దీనిపై ఎలా స్పందిస్తారని మంత్రిని ప్రశ్నించగా ‘అది రాజకీయ నిర్ణయం, ఇది సాంకేతిక పరమైన అంశం’ అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి విలేకరులకు వాగ్వివాదం జరిగింది. ‘ఆ రెండు పత్రికల ప్రతినిధులకు తాను సమాధానం ఇవ్వనని, ఇష్టం ఉంటే మాట్లాడతా లేకపోతే లేదని మంత్రి అన్నారు.

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి : వి.శ్రీనివాసరావు డిమాండ్

కృష్ణా నదీ జలాల విషయంలో గత ట్రిబ్యునల్స్ ఇచ్చిన నిర్ణయాలను పున:సమీక్ష చేయాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ఆంధ్రప్రదేశ్కు తీరని నష్టాన్ని కలిగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఎన్నికలల్లో లబ్దికోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృష్ణాజలాల వివాదాన్ని ముందుకు తెచ్చి రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నదీ జలాల విషయంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ఫైనల్ అని, దాన్ని మరలా సమీక్ష చేయడం అంటే తేనెతుట్టెను రేపడమేనని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్రాష్ట్ర నదీ జలాల విషయంలో రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సూచించారు. ఈ విషయంలో కేంద్రానికి లొంగిపోతే రాష్ట్రానికి తీరని ద్రోహం జరుగుతుందని పేర్కొన్నారు.

కేంద్రం నిర్ణయాలకు తలొగ్గితే రాష్ట్రానికి నష్టం : రైతుసంఘం

ఎన్నికల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు తలొగ్గితే రాష్ట్రానికి తీవ్ర నష్టం కలుగుతుందనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది.

## బిజెపిని ఓడించండి -రెడ్ ఫ్లాగ్ జాతీయ నేత ఉన్ని చెక్కన్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాబోయే ఎన్నికలలో బిజెపిని , , లౌకిక శక్తులను బలపరచాలని రెడ్ ఫ్లాగ్ జాతీయ నాయకులు పి సి ఉన్ని చెక్కన్ పిలుపునిచ్చారు. మహాసభలు నగరంలోని ప్రెస్ క్లబ్లో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మహాసభలో ప్రారంభోత్సవ చేస్తూ మాట్లాడారు. రాజ్యాంగాన్ని చట్టాలను ఉల్లంగించే బిజెపిని తక్షణమే గద్దె దింపాలని పిలుపునిచ్చారు. దేశంలో



ప్రజాస్వామ్య పాలన సాగటం లేదని ఆవేదన చెందారు. ,జర్నలిస్టులు, ఆదివాసీలు, గిరిజనులు, దళితులు, మైనారిటీలపై దాడులు చేస్తున్న బిజెపి మతోన్మాదులని ఓడించటం తక్షణ కర్తవ్యం అన్నారు. లేదంటే ప్రజాస్వామ్యం పరిరక్షించబడదని, చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సార్వభౌమాధికారం కాపాడాలంటే బిజెపిని ఓడించాలన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్రం కాపాడాలంటే బిజెపిని గద్దించటం అవసరముందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాగాలంటే బిజెపిని పారద్రోలని అన్నారు. బిజెపి ఈ దేశానికి పట్టిన గ్రహణమని హేళన చేశారు. రెడ్ ఫ్లాగ్ పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు థామస్ ఫ్రెడ్డి మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పరిణామాల్ని పార్టీ సభ్యుల అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక పరిణామాలు, ఆర్థిక స్థితిగతులు అధ్యయనం చేయకపోతే పార్టీలో పని చేయలేమని, పార్టీ అభివృద్ధికి కృషి చేయలేమని సభ్యులకు సూచించారు.కేంద్ర కార్యవర్గ సభ్యులు బసవలింగప్ప మాట్లాడుతూ గత మహాసభల కన్నా ఈ మహాసభలకి ఆంధ్ర, రాష్ట్రాలలో రెడ్ ఫ్లాగ్ బలపడిందని తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నిక ఏపీ కార్యదర్శిగా మరీదు ప్రసాద్ బాబు, ఎన్నుకోబడ్డారు. మరో 8 మంది సభ్యులతో కమిటీ ఏర్పడింది.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ “కాంతి క్రాంతి”



(ప్రజాపాలన న్యూస్):: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సంఘీభావం తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీఇచ్చిన “కాంతి క్రాంతి”పిలుపుమేరకు ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సూచన మేరకు శనివారం ఏడు గంటల నుండి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు ఐదు నిమిషాల పాటు మధిరలో విజయవాడ రోడ్ లోని చేకూరి రవి ఇంటి ముందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారుఈ కార్యక్రమంలోమధిరటౌన్ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, తెలుగుదేశం నాయకులు రావి కోటేశ్వరరావు, గద్దల ప్రకాష్ రావు, జమ్ముల కోటేశ్వరావు, మందడం శ్రీనివాసరావు, శోభన్ బాబు, గూడెల్లి నాగేశ్వరావు, చేకూరి రవి, ముసలి, కనకారావు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రకటన

చీరాల సంత బజారు శ్రీ భద్రా వతీ అమ్మవారి సమేత భావన ఋషి స్వామి దేవస్థానంకు చెందిన, ముంతా వారి సెంటర్ లోని, శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ 14వ వార్డు (ప్రస్తుతం 16వ వార్డు) డోర్ నంబర్ - 125,అసెస్ మెంట్ నంబర్ 8436 (అప్పటి రికార్డ్ ప్రకారం) రెండు గదుల పెంకుటిల్లు, శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కుప్ప కూలిపడిపోయింది. శ్రీ భావనా ఋషి స్వామి వారి కృప వల న,ఆ సమయంలో ఎవరూ ఆ ఇంట్లో లేక పోవటంతో, ఎటు వంటి ప్రమాదం జరగలేదు. దేవస్థాన మరియు సంఘ అభివృద్ధికి, నిరంతరం అండగా నిలుస్తున్న శ్రేయోభిలాషులకు,పద్మశాలీయ సంఘ సభ్యుల కు, మా బాధ్యతగా భావించి తెలియజేస్తున్నాము.

ఇట్లు
పల్లేల వెంకటేశ్వరరావు,
అధ్యక్షులు,

పద్మశాలీయబహూత్తమ సంఘం, శ్రీ భద్రావతీ అమ్మవారి సమేత భావనా ఋషి స్వామి దేవస్థానం, సంత బజారు, చీరాల.

# రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులు కులం పేరిట పార్టీ పేరిట పథకాలకు దూరమవుతున్నారు

## డా. గోదా జాన్ పాల్ జై భీమ్ భారత పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులు కులం పేరిట పార్టీ పేరిట పథకాలకు దూరమవుతున్నారని జై భీమ్ భారత పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ గోదా జాన్ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నరసరావుపేట నియోజకవర్గం పట్టణ కేంద్రంలో మొదలైన జై భీమ్ భారత్ పార్టీ ప్రచారం . డా గోదా జాన్ పాల్ జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ మరియు పల్నాడు గుంటూరు జిల్లాల సమన్వయకర్తల తో పార్టీ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పక్షాన నిరంతరం పనిచేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ లిఉద్యోగులు వారి హక్కులు నిరుద్యోగులు వారి సమస్యలు అలాగే రాష్ట్ర భవిష్యత్తుకై నిరంతర శ్రమించి, భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు పార్టీ అధినేత మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టిన జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట అసెంబ్లీ ఇన్చార్జ్ డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకి ప్రజల గురవుతున్నారని, దళిత గిరిజనులు కు స్మశాన వాటిక లలో సరైన వసతులు లేక ఇబ్బంది పడే గ్రామాలు కోకొల్లలు అని ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఎంతోమంది కులం పేరిట పార్టీ పేరిట పథకాలకు దూరమవుతున్నారనిలి వీట0న్నిటిని రూపుమాపటానికి గడపగడపకు జై భీమ్ భారత్ పార్టీ ప్రజల వద్దకు చేరటానికి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని నేటికీ రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ప్రధానంగా నంద్యాలలో లిఅబ్దుల్ సలాం కుటుంబానికి జరిగిన అన్యాయం పై మా పోరాటం నుండి డాక్టర్ సుధాకర్ చనిపోయే దగ్గర్నుండి అలాగే దళిత గిరిజనులకు ఎత్తివేసిన 27 పథకాలు %మీాజ% అనంత బాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసిన ఘటన ఇలా చూస్తూ పోతే ఆగస్ట్ 15న గుంటూరు నడిబొడ్డులో రమ్య అనే విద్యార్థి పై జరిగిన హత్య వరకు జై భీమ్ భారత్ పార్టీ బాధితుల పక్షాన పోరాటం చేసిందని మరెన్నో పోరాటాలు ప్రజల పక్షాన భవిష్యత్తులో చేయనుందని, నియోజకవర్గ ప్రజలు జై భీమ్ భారత్ పార్టీని ఆదరించి రాబోయే ఎన్నికల్లో నన్ను గెలిపించాలని నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా డా గోదా జాన్ పాల్లి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ...

## కబడ్డీ పోటీలకు వాగ్దేవి విద్యార్థిని విద్యార్థులు ఎంపిక



పల్నాడు జిల్లా. నరసరావుపేట . అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వాగ్దేవి కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓగురి నాగేశ్వరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, చేబ్రోలు జూనియర్ కళాశాలలో నిర్వహించిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు బాలుర విభాగంలో జి.మోహన్, బి.గోపి,బాలికల విభాగంలో కే.రేఖ,ఎస్.కె.షాజహాన్ బి లు ఎంపికైనట్లు తెలిపారు, ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు కాట్ల.రామ కోటేశ్వరావు,కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి,అచ్యుతరావు,కళాశాల వ్యాయామ అధ్యాపకులు రాయల ఆంజనేయులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

## దేవరంపాడు గ్రామపంచాయతీలో ఆరోగ్య సురక్ష



రాజుపాలెం ప్రజాపాలన :జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అశ్రీపున్నిస్సా బేగం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు వైద్య క్యాంపును సందర్శించి ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏ విధంగా సద్వినియోగం చేర్చుకుంటున్నారో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన సంపూర్ణ పోషకాహార స్టాల్ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, ముఖ్యంగా షుగర్, బిపి పరీక్షలు కంటికి సంబంధించిన పరీక్షలు ఎన్నో రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి డాక్టర్ల పర్యవేక్షణలో ఉచితం మందులు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు




చందర్లపాడు అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని కోనయిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మె ల్యే మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్ర భుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు బుక్లెట్ ను వా రికి అందజేసి సమస్యలేవైనా ఉన్నాయని అడిగి తె లుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తు న్నాయని.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జగనన్న అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజ లకు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్ర త్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యా ర్థులు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాలకు స మన్యాయం చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో సచి వాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, సిమెంట్ రోడ్లు, డ్రైన్ లతో పాటు అభివృ ద్ధి పనులు చేపడుతూ.. గ్రామాలను పట్టణాలకు దీ టుగా అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మంచి చేస్తున్న ప్ర భుత్వానికి రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని ఎ మ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు

## శావల్యాపురం మండల మాల మహానాడు ఉపాధ్యక్షులుగా అన్నపురెడ్డి ఓబులేసు



పల్నాడు జిల్లా. వినుకొండ .అక్టోబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి.) శావల్యాపురం మండల మాల మహానాడు ఉపాధ్యక్షులుగా అన్నపురెడ్డి ఓబులేసు ఎన్నుకోవడం జరిగింది. శనివారం వినుకొండ నియోజకవర్గం కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోంద్రు విజయ్ చేతుల మీదుగా అన్నపురెడ్డి ఓబులేసు శావల్యాపురం మండల ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందని అదేవిధంగా మండలంలోని మాలల సమస్యలపై పనిచేయాలని ప్రతి గ్రామములో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యోగ విద్యార్థి మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

## ఆకస్మాత్తుగా కూలిపోయిన శిథిలావస్థకు చేరిన పెంకుటిల్లు



చీరాల, అక్టోబర్ 07, ప్రజాపాలన : చీరాల సంత బజారు లోని శ్రీ భద్రావతి సమేత భావ నాఋషి స్వామి దేవస్థానంకు చెందిన, పద్మశాలీయ బహు త్తమ సంఘ పర్యవేక్షణలోని, ముంతా వారి సెంటర్ సమీపం లోని,శిధిలావస్థకు చేరిన పెంకు టిల్లు శుక్రవారం అర్ధరాత్రి ప్రాం తంలో కుప్ప కూలిపోయింది. ఆ సమయంలో ఆ ఇంట్లో ఎవ రూ లేకపోవడంతో పెను ప్రమా దం తప్పింది. ఎటువంటి నష్టం వాటిల్లకుండా, పెను ప్రమాదం తప్పినందుకు స్థానికులు ఊపి రి పీల్చుకున్నారు. శిధిలావస్థకు చేరిన పెంకుటిల్లు ఏ క్షణంలోనైనా, కూలిపోతుందేమోనని స్థానికులు చేసిన ఫిర్యాదుల మేరకు, దేవస్థాన ప్రతినిధులు ఇదే విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి నట్లు విశ్వసనీయ సమాచారం.

## సహోద్యోగి కుటుంబానికి చేయూత



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 7( ప్రజా పాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న %ఎజ 54 +%. అనీల్ కుమార్ గుంటూరు పరేడ్ గ్రౌండ్ నందు జరుగుతున్న ఎస్సై అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షల బందోబస్తు విధులకు హాజరై,తిరిగి తమ సొంత గ్రామమైన ఫిరంగిపురం గ్రామానికి గత 21.09.2023 తేదీన తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో వేములూరిపాడు గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగినది. ఆయన కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించడానికి వారి తోటి బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లు ముందుకు వచ్చి %=ం%. 2,27,500/- నగదు చెక్కును శనివారం (07.10.2023) జిల్లా ఎస్పీ చేతుల మీదుగా స్వర్గీయ అనిల్ సతీమణి . మేరీ సుజాత కి అందించడం జరిగినది..అదే విధంగా పోలీస్ అసోసియేషన్ తరపున రూ.1,00,000/- అసోసియేషన్ ఫండ్ చెక్కును కూడా అందించడం జరిగినది. సహోద్యోగి కుటుంబానికి చేయూత అందించడానికి ముందుకు వచ్చిన %ూచీ% చేసిన మరియు 2004 బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. స్వర్గీయ %ఎజ +%. అనిల్ కుటుంబానికి పోలీస్ తరపున రావలసిన అన్ని బెనిఫిట్స్ ను సకాలంలో అందిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల రావు , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు,వేణు తదితరులు పాల్గొన్నారు.

## 460 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలో గత 460 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో పేదలకు ఆహారా న్ని అందించే గొప్ప ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ని నిర్వహిస్తూ వస్తున్నారు అదే క్రమంలో శనివారం రో జు కూడా అన్న క్యాంటీన్ నిర్వహించి పలువురికి అ న్నదానాన్ని గావించారు శనివారం టిడిపి జాతీయ కోశాధికారి,నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీరాంరాజ గోపాల్ (తాతయ్య) అన్నా క్యాంటీన్లో అన్న ప్రసా దం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు,మైనేని రాధాకృష్ణ, యానాల గోపీచంద్, గుత్తా పార్థసారధి ప్రారంభించారు

## దుర్వాసులు రెడ్డి కి జన్మదిన వేడుకలు




ప్రజా పాలన న్యూస్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం జాడ్ల పేట గ్రామానికి చెందిన యువ నాయకుడు దుర్వాసులు రెడ్డి శనివారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. స్నేహితులు వెంకటేష్, గోవింద్ రెడ్డి, నరేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, కొత్తపల్లి చంద్రశేఖర్, కుట్టి విలేఖరి వీరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది.

## టిడిపి అధ్వర్యంలో 25వ రోజు విన్నుతంగా రిలే నిరహార దీక్షలు




గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 25వ రోజు విన్నుతంగా ఒంటి కాలుపై నిలచి నిరసన తెలిపారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ చంద్రబాబు అరెస్టు సమయంలో ముందుగా 4వేల కోట్లు అన్నారు. తర్వత 360 కోట్లు, ఆ తర్వత 27 కోట్లు టిడిపి ఏక్వంట్లో వెళ్ళాయాని ఇలా పొంతన లేని విధంగా అధికారంతో ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు సృషించి ప్రజలను మోసం చేస్తున్నరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి 1 సీటు కుడా రాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు పొట్లూరి వెంకటకృష్ణారావు, షేక్ జానీ షరీఫ్, అర్నేపల్లి పాండు, తేనేల ఏడుకొండలు, మాదల సురేష్, పొట్లూరి వెంకటేశ్వరరావు, దారపురెడ్డి శేషు, యార్లగడ్డ సుధారాణి, షేక్ కరీంముల్లా, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పొట్లూరి రమాదేవి, షేక్ మున్న, పెన్నేరు విశ్వనాథం, ఎండ్లూరి కుమార్, గొరిపర్తి ప్రసాద్, కంచర్ల సుధాకర్, మజ్జాడ నాగరాజు, పోలసి ఉమామహేశ్వరరావు, రేణుశివకుమార్, శ్రీనివాసరావు సలుమూరి తిరపతి, తదితరులు పాల్గొన్నారు.

## అంకయ్యకు నివాళులు అర్పించిన ఏర్పేడు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం నచ్చనేరి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యుడు గోపాల్ తన తండ్రి అంకయ్య వయస్సు 70 సంవత్సరాలు మరణించడం జరిగింది. ఆయన మరణ వార్త తెలుసుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అక్కడికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. ఏర్పేడు అంబేద్కర్ భవన్ అధ్యక్షులు పి వాసుదేవులు, ఉపాధ్యక్షుడు మెరుం. శంకరయ్య కోశాధికారి నారాయణ, సుధాకర్, అమ్మడూరు నరేష్, చంద్ర, గోపాల్, తదితరులు నివాళులు అర్పించారు.

# దళిత ఆదివాసీల అభివృద్ధికి రాజకీయ పార్టీలు కృషి చేయాలి

## డి.బి.ఆర్సి రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట : అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి): దళిత ఆదివాసి మ్యానిఫెస్టో 2024 వ సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో దళిత ఆదివాసీల సంక్షేమ,అభివృద్ధి,రక్షణ కోసం ప్రాధాన్యతను కల్పించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక నరసరావుపేట విజయ రెసిడెన్సి మీటింగ్ హాల్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత ఆదివాసి మ్యానిఫెస్టో 2024 పల్నాడు జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత ఆదివాసీలు 23 శాతానికి పైగా ఉన్నారని వారికి సామాజికంగా,ఆర్థికంగా ఎదగడానికి వాళ్ళ జీవన పరిస్థితులు ఆధారంగా రాబోయే ఎన్నికల్ల మ్యానిఫెస్టోలో చేర్చేందుకు అన్ని జిల్లాలలో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని దానిలో వచ్చిన అంశాలను సేకరించి రాబోయే 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు మ్యానిఫెస్టో ఎజెండాను ఇవ్వటం జరుగుతుందని వారన్నారు, హ్యాండ్స్ ఫ్ కంపాషన్ సంస్థ డైరెక్టర్ సన్నీ మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు విద్య,ఉపాధి అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆదాయాన్ని పెంపొందింప చేసే విధంగా ప్రభుత్వాలే కృషి చేయాలని వారు అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర మహిళా ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఆదివాసి పిల్లలు, మహిళలు విద్య, ఉపాధి రంగాలలో వెనకబడి ఉన్నారని వారిపై ఇప్పటికి కూడా హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని నివారించడం కోసం అన్ని రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో వాళ్ళ మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన మహిళ సాధికారత కోసం కృషి చేయాలనివారు అన్నారు.

డి.బి.ఆర్.సి నరసరావుపేట సిటీ కోఆర్డినేటర్ వేణు మాట్లాడుతూ వేస్ట్ స్పీకర్స్, డిఎస్టీలు ఇప్పటికీ కూడా వారికి మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్య వారికి అందుబాటులో లేదని వాళ్ళు ఆహారం కోసం, ఆదాయం కోసం వలసలు వెళుతున్న కారణంగా విద్య దూరమవుతుందని వలసలను నివారించేందుకు ప్రభుత్వాలు వారికి ప్రత్యేకమైన బడ్జెట్ను కేటాయించి వలసలు నివారించాలని, వారికి ఆధారం ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా మహిళా కోఆర్డినేటర్ గడ్డిపతి కోటి రత్నం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అడప మోహన్ , కె కోటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గంజి మాల రవికుమార్, ప్రథం సంస్థ కోఆర్డినేటర్ ఫణిద నాయక్, బేడ బుడగ జంగాల రాష్ట్ర సభ్యులు కడమంచి శ్రీనివాసరావు, మరియు పల్నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ దళిత గిరిజన ఆదివాసీ సంఘాల నాయకులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంనకు ఏసీ మిషన్ ను అందజేసిన రాప్ స్టార్ సభ్యులు



పెనుగంచిప్రోలు అక్టోబర్7 ప్రజాపాలన ప్రతినిధిశ్రీ తి రుపతమ్మ అమ్మవారి దేవస్థానం కు నందిగామ పట్ట ణ వాస్తవ్యులు నల్లాని రాఘవేంద్ర మరియు రాప్ స్టా ర్ సభ్యులుసుమారు 43 వేల రూపాయల ఖరీదు చే సే ఇంటర్నల్ ఏసి మిషన్ విరాళంగా ఆలయ చైర్మన్ ఇంజం చెన్న కేశవరావు, ధర్మకర్తలు కోలా రామారావు కర్ల వెంకటేశ్వర్లు, ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్, ఎ లక్ట్రికల్ ఏఈ అరవింద్ సమక్షంలో ఇచ్చినారు.వారి కి ఆలయ అర్చకులు వేద పండితులచేఆశీర్వచనం చేసి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు


## ప్రభుత్వ వైఖరి మీద తన తీవ్ర నిరసనను తెలియజేసిన డా.కడియాల



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రభుత్వ వైఖరి మీద తీవ్ర నిరసనను తెలియజేసిన తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా శనివారం గుంటూరులో తలపెట్టిన శాంతియుత ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనకూడదు అని డా .కడియాల వెంకటేశ్వరరావు కి నోటీసులు ఇచ్చిన పోలీస్ అధికారులు.ఈ సంధర్భంగా డా కడియాల పోలీసుల తీరు మీద మండిపడ్డారు. శాంతియుతంగా మేము జరిపే పోరాటాన్ని ఆపి మా హక్కులని కాలరాసే అధికారం మీకు ఎవరివచ్చారు అని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. పోలీసులు ఇచ్చిన నోటీసుని వాళ్ళ ముందే తగలబెట్టి ప్రభుత్వ వైఖరి మీద తన తీవ్ర నిరసనను తెలియజేసారు.

## రాబోయేది తెదేపా ప్రభుత్వమే మాజీ ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య

నందిగామ అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధిపట్టణం లో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శని వారం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటన విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ మాజీ శాసన సభ్యురాలు తంగి రాల సౌమ్య ఆధ్వర్యంలో గత 25 రోజులుగా రిలే ని రాహార దీక్షలు కొనసాగిస్తున్నారు అదే క్రమంలో శని వారం రోజు కూడా కంచికచర్ల మండలం పరిటాల గ్రా మ తెదేపా నేతలకు జనసేన తెదేపా నేతలు నిరాహా ర దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే తంగెరాల సౌమ్య మాట్లాడుతూజగన్ రెడ్డి ప్రభు త్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన చంద్రబాబు నా యుడుకడిగిన ముత్యంలా బయటకు వస్తారని జో స్యం పలికారురాష్ట్రంలోని ప్రజలు, అన్ని రాష్ట్రాల, జాతి సంపద చంద్రబాబు నాయుడ గురించి ప్రతి ఒక్కరూ చెబుతున్నారు, ఆయన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేస్తున్నారు.రాజకీయాలు శాశ్వతం కాదు. అన్ని రోజులు ఒకేలా ఉ ండవురేపు వచ్చేది తెలుగు దేశ ప్రభుత్వమేఅన్నారు



## వచ్చే ఎన్నికల్లో మాదిగలకు 15 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లు కేటాయించే పార్టీకే తమ మద్దతు



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 7:ఈలకు 15 శాతం ఎమ్మెల్యేలు రెండు శాతం ఎంపీలు ఇస్తేనే అ రాజకీయ పార్టీ కే తాము మద్దతు ఇస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు స్పష్టం చేశారు..బాపట్లలో శనివారం ఆయన పర్యటించారు. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం కు చెందిన బనసాల రామకృష్ణను ప్రకటించారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీలన్నీ మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేస్తూనే ఉన్నాయని.. ఇకపై తమకు న్యాయం చేసే రాజకీయ పార్టీతోనే తాము ప్రయాణం చేస్తామని తెలిపారు. భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరం అధ్యక్షుడు అట్లూరి విజయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## దోమల బాబోయ్ దోమలు.. మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలం: ఎంఐఎం పార్టీ నాయకులు



పల్నాడు జిల్లా . నరసరావుపేట, అక్టోబర్ 7( ప్రజా పాలన ప్రతినిధి.) మా ఆరోగ్యలు దోమల, భారీ నుండి కాపాడండి సైడ్ మురికి కాలువలు నిర్మాణం చేసి అంటూ ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో 7, వ వార్డు ప్రజలు స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎం ఈ ఓ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి మాట్లాడుతూ , ఆస్తి పన్ను చేత పన్ను వసూలు చేసే సచివాలయల సిబ్బంది మరియు మున్సిపల్ అధికారులు, మౌలిక వసుతుల కలిపించాలని కోరితే మౌనం ఎందుకు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,, నిర్లక్ష్యని విడి అభివృద్ధి పై ద్రుష్టి పెట్టి సైడ్ కాలువలు నిర్మాణం చెప్పటాలి అని డిమాండ్ చేశారు కనీసం ముఖ్యం గా మౌలిక వసుతులలో ముఖ్యం అయినా మురికి కాలువలు కూడా నిర్మాణం చెప్పటలేని పరిస్థితి మున్సిపాలిటీలో వుంది అని తెలిపారు,, పేరు కి మాత్రం పల్నాడు జిల్లా కేంద్రం అభివృద్ధి లో మాత్రం సూన్యం అనేలా వుంది నరసరావుపేట మున్సిపాలిటీ పరిస్థితి అని ఆవేదన వ్యక్తపరిచారు,, చిన్న పని కూడా చేయటం చేతకాకపోవటం అంటే ఎంత దారుణంగా వుందో పరిస్థితి అర్థం అవుతుంది అని తెలిపారు,, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే సైడ్ కాలువలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు వంట వార్పు తో నిరసన మరియు దీక్ష చెప్పటం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి , అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి, సలాం, కరీముల్లా , మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతికి చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ వారు శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తిరుపతి ఐఐటి క్యాంపస్ లో ఐఐటి విద్యార్థిని విద్యార్థులు ప్రొఫెసర్లు రక్తదానం చేశారు. ఎన్టీఆర్ నిధికి ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశం. సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగింది. తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్. కేఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ రక్తం రక్తనిధికి మా విద్యార్థులు ఇవ్వడం అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు వినలేని కృషి చేశారని తెలియజేశారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఎల్లమ్మకు 50 కొబ్బరి కాయలు కొట్టిన ఓ కండ్లు కనబడని మహిళ





చంద్రగిరి, అక్టోబర్ 07 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం నడింపల్లికి చెందిన నాగమ్మ అనే కండ్లు కనబడని మహిళ శనివారం బంధువుల సహాయంతో చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని మూలస్థన ఎల్లమ్మకు 50 కొబ్బరికాయలను అమ్మవారికి కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి హుండీలో కానుకలు సమర్పించు కున్నారు. అనంతరం నాగమ్మ మాట్లాడుతూ మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయలేదని,తన లాంటి కబోదిరాలికే తెలుస్తరీ వుందని, అధికార పక్షం కండ్లు ఉండినా చూడలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలలో దేశ విదేశాలలో కూడా చంద్రబాబు కోసం ఎంతోమంది నిరసనలు తెలుపుతున్నట్లు తాను చూడలేకపోయినా, వింటున్నట్లు తెలిపారు. చంద్రబాబు త్వరగా బయటకు రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు నాగమ్మ చెప్పారు.

## చంద్రబాబు అక్రమ కేసులు నుంచి కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ 101 కొబ్బరికాయ కొట్టారు తెదేపా నాయకులు



గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 7: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ మండలం కృష్ణునిపాలెం గ్రామంలో శ్రీ పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ చంద్రబాబు క్షేమం కోరుతూ నూటొక్క కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గోకవరం మండల నాయకులు కృష్ణుని పాలెం శివాలయం నుండి కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి గుడి వరకు పాదయాత్ర కార్యక్రమం తలపెట్టారు కానీ ప్రభుత్వ పెద్దలు హడలెత్తిపోయిన పోలీసుల ద్వారా పాదయాత్రను అడ్డుపడడం జరిగిందని నెహ్రూ అన్నారు. దేవుని గుడికి పాదయాత్ర చేస్తే ఈ ప్రభుత్వానికి అంత భయం ఎందుకు అని నెహ్రూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను సైతం వైసిపి అనిచి వేస్తుందని నెహ్రూ అన్నారు. మా నాయకుడు చంద్రబాబు శాంతియుతంగా ర్యాలీ చేయాలని మాకు పిలుపు ఇవ్వడంతో 29 రోజుల నుండి ఎక్కడా ఏ అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా శాంతియుతంగా నిరసన తెలిపామని నెహ్రూ అన్నారు. వైసీపీ అధికారం చేపట్టి ఈ రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టిందని, ఏపీకి వెలుగులను పంచేది తేదేపా అని నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగరౌతు రాము, క్లస్టర్ ఇంచార్జ్ లు కన్నబాబు, భరత్ బాబు, ఉంగరాల రాము, పాలూరి బోసి బాబు, బత్తుల సత్తిబాబు,ఈది అశోక్, గునిపె భరత్,అచ్చన్న దొర, పోసిన ప్రసాద్, నలమహారాజు, చింతల రామకృష్ణ, మండిగ బాలాజీ,గుండా శివప్రసాద్, మండిగ గంగాధర్, గళ్ళ రాము, నాళం వెంకటపతి,పిట్టా అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## సత్రం ఏర్పాటు కోసం స్థలం ఇప్పించాలని శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వినతి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 7 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం వైసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గల కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో ఆయా సామాజిక వర్గాల వారికి సత్రములు కలవు. మహాశివరాత్రి పండుగ , కార్తీక పౌర్ణమి,తొలి ఏకాదశి తోపాటు ఇతర పండుగ రోజున అన్నదాన కార్యక్రమాలు చేయుటమే కాకుండా సత్రములలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఉండుటకు వసతులు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా మా సామాజిక వర్గంమైన (లంబాడి, సుగాలి)లకు సత్రము ఏర్పాటు చేసుకోవడానికి స్థలం ఇప్పించాలని శాసనసభ్యులకు విన్నవించారు. రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు సహకారంతో శాసనసభ్యులకు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారి ఆదేశాల మేరకు తాహసిల్దార్ ఆర్.వి రమణా నాయక్ ను కలవడం జరిగింది. మేరకు గిరిజన సంఘాల నాయకులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బి.శ్రీను నాయక్, ఉపాధ్యక్షులు దేవర డేవిడ్, కోశాధికారి బి. రాంబాబు నాయక్, విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యా నాయక్, గిరిజన విద్యార్థి సేన కేతావతు పాండు నాయక్, గిరిజన నాయకులు హేమ్లు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




# గుంటూరు కారం' పాన్ ఇండియన్ రిలీజ్ పై క్లారిటీ ఇచ్చిన నిర్మాత




సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరు కారం ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, మీనాక్షి చౌదరీ హీరోయిన్స్ గా నటిస్తుండగా ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నారు. మహేష్ బాబు ఊర మాస్ రోల్ చేస్తున్న ఈ మూవీని హారికా హాసినీ క్రియేషన్స్ సంస్థ గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తోంది.మాస్ యాక్షన్ తో కూడిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందతున్న ఈ మూవీలో జగపతిబాబు విలన్ గా కనిపించనున్నారు. ఇక తాజాగా ఒక ఇంటర్వ్యూలో భాగంగా నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ గుంటూరు కారం మూవీని అయితే తమకు తెలుగు వర్షన్ లోనే రిలీజ్ చేసే ఆలోచన ఉందని, ఇతర భాషల రిలీజ్ ఆలోచన లేదని అన్నారు. దానిని బట్టి ఈ మూవీ కేవలం తెలుగు వర్షన్ లో రీజినల్ మూవీగా రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. కాగా గుంటూరు కారం మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి 2024 జనవరి 12న సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.

# మహేష్ పై బోయపాటి మాస్ స్టేట్మెంట్ వైరల్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తో "గుంటూరు కారం" అనే పక్కా మాస్ ఫ్లిక్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే మహేష్ బాబుకి సరైన మాస్ సినిమా పడితే ఎలా ఉంటుందో ఇండస్ట్రీ మొత్తానికి కూడా తెలుసు. మరి అలాంటిది మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను లాంటి దర్శకునితో కేవలం ఓ పక్కా కమర్షియల్ సినిమా పడితే ఎలా ఉంటుందో కూడా అర్థం చేసుకోవచ్చు. కానీ ఈ కాంబినేషన్ అయితే ఇంకా పడలేదు కానీ లేటెస్ట్ గా బోయపాటి శ్రీను మహేష్ బాబు పై చేసిన ఓ సాలిడ్ స్టేట్మెంట్ ఫ్యాన్స్ లో వైరల్ గా మారింది. మహేష్ బాబు గారితో ఓ కమర్షియల్ సినిమా చేయాలని, మహేష్ ఏదైనా చెయ్యగలరు మాస్ క్లాస్ ఫ్యామిలీ అది ఇది అని లేదు ఆయన ఒక ఆల్ రౌండర్ అని తన మార్క్ మాస్ స్టేట్మెంట్ ని తెలిపారు. దీనితో మహేష్ పై బోయపాటి రెస్పాన్స్ మంచి వైరల్ గా మారింది.

# రాజమౌళి ఆవిష్కరించిన కనకాల 'బబుల్‌గమ్'





సీనియర్ నటుడు రాజీవ్ కనకాల, యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెల్సిందే. రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ను రివీల్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ ని టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రేక్షకులకు పరిచయం చేశాడు. హీరోయిన్ తో కలిసి ఉన్న రోషన్ కనకాల పోస్టర్ ని విడుదల చేశారు. ఇక ఈ సినిమాకి విభిన్నంగా 'బబుల్ గమ్' అనే టైటిల్ ని ఖరారు చేశారు. రోషన్ బబుల్ గమ్ ఊదుతూ హీరోయిన్ కి క్లోజ్ గా ఉన్న పోస్టర్ ని విడుదల చేయడం ద్వారా సినిమాకి బబుల్ గమ్ కి ఏదో లింక్ ఉన్నట్టు దర్శకుడు చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. రాజమౌళి విడుదల చేసిన పోస్టర్ లో అక్టోబర్ 10న సినిమా నుంచి గ్లిమ్స్ ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంలో రోషన్ కనకాల కి జోడీగా మానస హీరోయిన్ గా నటిస్తోంది. ఇద్దరి జోడీ ఈ పోస్ట్ లో కన్నుల విందు అన్నట్లుగా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. యాంకర్ గా సుమ, నటుడిగా రాజీవ్ కనకాల తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలా పాపులర్ సెలబ్రెటీలు. బబుల్ గమ్ సినిమా తో రోషన్ మినిమం సక్సెస్ ని దక్కించుకున్నా కూడా ముందు ముందు పెద్ద సినిమాల్లో.. పెద్ద బ్యానర్ ల్లో నటించే అవకాశాలను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. రోషన్ హీరోగా పెద్ద దర్శకులతో సినిమాలు సెట్ చేయగల సత్తా సుమ మరియు రాజీవ్ కనకాలకు ఉంది. కనుక రోషన్ కెరీర్ ఎలా ఉంటుందో బబుల్ గమ్ ని బట్టి ఆధారపడి ఉంటుంది. మొదటి సినిమా మొదటి పోస్టర్ ని టాలీవుడ్ జక్కన్న రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేయించుకున్న రోషన్ అదృష్టవంతుడు అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఏ పార్టీని ఉద్దేశించి ఆ సీన్స్ తీయలేదన్న అట్లీ!



తమిళ దర్శకుడు అట్లీ తన బ్లాక్ బస్టర్ చిత్రం 'జవాన్' రాజకీయ సందేశం గురించి తాజా ఇంటర్వ్యూలో మాట్లాడాడు. జవాన్ ఇటీవల విడుదలై అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అంతేకాకుండా కింగ్ ఖాన్ షారూఖ్ ను కొత్త ఎత్తులకు చేర్చింది. ఇది విడుదలైన తర్వాత చాలామంది షారూఖ్ ఖాన్‌కు రాజకీయాలను ఆపాదించారు. అతడి వ్యక్తిగత జీవిత అనుభవాలను ప్రతిబింబించే సన్నివేశాలను ఇందులో చూపించారని చాలామంది వ్యాఖ్యానించారు. ఒక ఇంటర్వ్యూలో అట్లీ తమిళ ఇండస్ట్రీలో తన మునుపటి సినిమాల్లోను సామాజికంగా తెలివైన విషయాల్ని చూపించినందున అవి బాగా ఆడాయని అన్నారు. సినిమాలో సందేశం ఇవ్వాలని ఆలోచిస్తానని అట్లీ తెలిపాడు. అయితే రాజకీయ పార్టీలను దృష్టిలో పెట్టుకుని జవాన్ లో ఏ సీన్ ని తెరకెక్కించలేదని అన్నాడు.తాజాగా ప్రముఖ జాతీయ మీడియా చాటింగ్ సెషన్ లో అట్లీ చాలా విషయాలపై ముచ్చటించారు. జవాన్ రాజకీయ సందేశాలలో ఎక్కువ భాగం షారుఖ్‌కు వ్యక్తిగతంగా ఆపాదించబడినా కానీ, అట్లీ ఇలాంటి వాటిని సీరియస్ గా తీసుకోడని గమనించాలి. అట్లీ మాట్లాడుతూ "నేను కూడా ప్రెస్‌లో భాగమే.. మీడియాలోను భాగమే. నేను ఒక బాధ్యతతో వినోదం అందించాలి. అయితే నేను ఇప్పటికీ సందేశం లేకుండా ప్రేక్షకులను అలరించగలను. కానీ నేను నా పనిని సరైన మార్గంలో చేయలేను. నేటి సమస్యల గురించి నాకు తెలుసు. యాప్ట్ రచయితగా దర్శకుడిగా నేను వాటి గురించి మనం ఏమి చేయగలవో ఎల్లప్పుడూ ఆలోచిస్తూ ఉంటాను" అని అన్నాడు. "ఇది నా వాయిస్.. ఇది సామాన్యుడి వాయిస్..." అని వివరణ ఇచ్చాడు. జవాన్ లో సందేశం తమకు అనుకూలంగా ఉందని బిజెపి .. కాంగ్రెస్ రెండూ క్లెయిమ్ చేస్తున్న విషయాన్ని అట్లీ దృష్టికి తీసుకెళ్లగా అతడు ఇలా అన్నాడు, "ఒక పౌరుడిగా ప్రతి ఒక్కరూ చాలా బాధ్యత వహించాలి. నేను సినిమాలో రాజకీయాలు ఏవీ పేర్కొనడం లేదు మీరు తెలుసుకోవాలి. మీ ఓటు విలువ, ఎలా ఓటు వేయాలి? ఏ ప్రాతిపదికన ఎవరికి ఓటు వేయాలి? అనే నిర్ణయానికి రావాలి.ఇది కేవలం మాన్యువల్. మీ బాధ్యత ఏమిటో మేము వివరిస్తాము. ఏం చేయాలో మీరే నిర్ణయించాలి" అని సూచించాడు. ఈ చిత్రం ప్రత్యేకంగా ఏదైనా రాజకీయ పార్టీ కార్యకలాపాలకు సంబంధించినదా అని ప్రశ్నించగా, "ఇప్పటి నుండి 100 సంవత్సరాల తర్వాత కూడా నా సినిమాతో ప్రజలు రిలేట్ కావాలని అనుకుంటాను" అని అన్నారు. "ఒక కోచ్ ఒక విద్యార్థికి ఎలా బౌలింగ్ చేయాలో నేర్పిస్తే, అది తదుపరి మ్యాచ్ కోసం కాదు. జీవితకాలం కోసం. నేను జీవితకాల సందేశం సినిమాల్లో చెబుతున్నాను. నా సినిమాలు 100 సంవత్సరాలు నిలబడాలి" అని అట్లీ తెలివైన జవాబిచ్చారు.

# టీజర్ తో మంచి హైప్ తెచ్చుకున్న "అయలాన్"





కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శివ కార్తికేయన్ హీరోగా రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా దర్శకుడు ఆర్ రవికుమార్ తెరకెక్కిస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "అయలాన్" కోసం అందరికి తెలిసిందే. మరి ఇండియన్ సినిమా నుంచి వచ్చిన కొన్ని అవుట్ ఆఫ్ ది బాక్స్ చిత్రాల్లో ఒకటిగా ఇది కూడా అని చెప్పొచ్చు. మరి ఫస్ట్ లుక్ పోస్టర్ సహా గ్లింప్స్ సాలిడ్ బజ్ ని తెచ్చుకున్న ఈ చిత్రం ఇప్పుడు టీజర్ తో అయితే మరింత హైప్ ని తెచ్చుకుంది అని చెప్పాలి మేకర్స్ నిన్ననే తమిళ్ మరియు తెలుగు టీజర్ లను రిలీజ్ చేయగా రెండు భాషల ఆడియెన్స్ ని ఈ టీజర్ ఇంప్రెస్ చేసింది. దీనితో వచ్చే ఏడాది సంక్రాంతి కోసం మాత్రం అంతా మంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఫుల్ మూవీ పరంగా ఈ సినిమా అనుకున్న రేంజ్ అంచనాలు అందుకుంటుందో లేదో చూడాలి.

# బోయపాటి బీభత్సానికి బాలయ్య మాత్రమే



మాస్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న బోయపాటి శ్రీను తాజాగా స్కంద చిత్రంతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఈ చిత్రం డివైడ్ టాక్ సొంతం చేసుకుంది. మరీ శృతి మించిపోయిన వైలెన్స్, ఓవర్ గా అనిపించే బ్యాగ్రౌండ్ స్కోర్ తో క్యారెక్టర్ వెయిట్ ని రామ్ పోతినేని మోయలేకపోయాడనే మాట వినిపిస్తుంది. బోయపాటి అంటే లాజిక్ కి దూరంగా హీరో చేసే విన్యాసాలు ఉంటాయి. వందల మందిని కూడా ఈజీగా చంపేస్తాడు. పోలీస్ క్యారెక్టర్స్ కేవలం ప్రేక్షకపాత్రకి పరిమితం అవుతాయి. ఎంత పెద్ద రౌడీలు అయిన హీరో చేతిలో దారుణంగా దెబ్బలు తింటాడు. స్కంద సినిమా ఈ హద్దులు అన్ని దాటిపోయింది. రొటీన్ గా సాగే డైలాగ్స్, బీభత్సమైన ఎలివేషన్స్ తో మూవీ నడుస్తూ ఉంటుంది. ఈ పాత్రలో రామ్ ని అసలు ప్రేక్షకులు డైజెస్ట్ చేసుకోలేకపోయారు. ఈ కారణంగా మూవీ డిజాస్టర్ అయ్యింది. ఇప్పటి వరకు బ్రేక్ ఎవెన్ కలెక్షన్స్ లో 50 శాతం మాత్రమే రికవరీ వచ్చింది. స్కంద ఫ్లాప్ తో బోయపాటి బీభత్సానికి కేవలం బాలయ్య మాత్రమే సెట్ అవుతాడని నిర్ధారణ అయిపోయింది. సింహ, లెజెండ్, అఖండ సినిమాలతో బాలయ్యతో బోయపాటి హ్యాట్రిక్ కొట్టాడు. బాలయ్య కాకుండా బోయపాటి చేసిన సినిమాలలో దమ్ము, జయ జానకి నాయకా, వినయ విధేయ రామా, స్కంద సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. బాలయ్య తర్వాత కేవలం అల్లు అర్జున్ మాత్రమే సరైనోడు సినిమాలో బోయపాటి పాత్రని మోయగలిగాడు.

బయట హీరోలతో మూవీస్ చేసిన కూడా ఇకపై ఇదే రిజల్ట్ వచ్చే అవకాశం ఉందనే టాక్ ఇప్పుడు ఫిలిం నగర్ సర్కిల్ లో వినిపిస్తోంది. బోయపాటి మాత్రం సూర్యతో మూవీ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. అలాగే బాలయ్యతో అఖండ సీక్వెల్ కి రంగం సిద్ధం చేస్తున్నాడు. మరి వీటిలో ఏది ముంది సెట్స్ పైకి వెళ్తుందనేది క్లారిటీ లేదు. యంగ్ హీరోలు మాత్రం బోయపాటితో సినిమాలు చేసే విషయంలో కొద్దిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే అవకాశం అయితే ఉంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.